# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి   తెలంగాణ - రంగారెడ్డి   సంపుటి : 01   సంచిక : 34  గురువారం , మార్చి 05 , 2026 ,   పేజీలు - 8 + 8   వెల : 1 /-


## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

**- 101 మంది గల్లంతయినట్లు సమాచారం**



**కొలంబో,మార్చి 4 :** ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు.

మిగతా2లో...

## ఐదోరోజూ పరస్పర దాడులు

ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు

టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం

మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి



2లో

### హోంమంత్రి అమిత్ షాతో
## సీఎం రేవంత్ భేటీ

**ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన**

**సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా**





**న్యూఢిల్లీ,మార్చి 4 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతో ంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం మిగతా2లో...

### సింగూర్ డ్యామ్ భద్రతకు
# కట్టుదిట్టమైన చర్యలు


- త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు




**హైదరాబాద్,మార్చి 4 :** సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటి పారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించచడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని మిగతా2లో...

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,మార్చి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ మిగతా2లో...

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

- 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ
- ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ




**హైదరాబాద్,మార్చి 4 :** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ మిగతా2లో...



## డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

**కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ..ఒక రాజ్యసభ సీటు**

**చెన్నై,మార్చి 4 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు. తమిళనాడులో 234 అసెంబ్లీ మిగతా2లో...

## రాజ్యసభకు నితీశ్ కుమార్

**బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక**



**పాట్నా,మార్చి 4 :** బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్య సభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగు తున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మిగతా2లో...

## 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

**కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్,మార్చి 4 :** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మిగతా2లో...

## జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్ తదితరులు



- క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక గూండాగిరీ
- మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు

**ఆదిలాబాద్,మార్చి 4 :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో మిగతా2లో...

## వేట్లపాలెం ఘటనలో మరొకరు మృతి

**- 25కు చేరిన మృతుల సంఖ్య**



**కాకినాడ,మార్చి 4 :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలు డులో మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగు తుంది. పంట పొలాల మధ్య నెలకొల్పి తయారీ కేంద్రంలో ఫిబ్రవరి 28న మిగతా2లో...

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్ మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయం లో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు.సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీ కరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్‌లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷–లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ,÷ల్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రో÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.

# డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటిమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజీవ్రాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎస్ఏఎన్ వశీగరణ్ మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజీవ్రాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నా మని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రాజ్యసభకు నితీశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం దీనికి కావాల్సిన పక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఆయన కుమారుడు రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్నారని కూడా తెలుస్తోంది. అందుకే ఆయన జాతీయ రాజకీయాలకు దగ్గరవుతున్నారని ప్రచారం.

# జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్ తదితరులు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# హిందూ పండగలంటే చిన్న చూపెందుకు..?

- సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

**హైదరాబాద్,మార్చి 4** :హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలిం చారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

# ఐదోరోజూ పరస్పర దాడులు

**టెహ్రాన్,మార్చి 4** : ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సులేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళు లు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎదుట లొంగిపో యారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు ,అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందిం చారు. దేశంలో మావోయి స్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహె చ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణిం చిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

(మొదటి పేజీ తరువాయి)

శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
గురువారం,
మార్చి 05, 2026


# ఇఫ్తార్ మాదిరిగా హిందువులకు ప్రత్యేక కార్యక్రమాలేవి



**హైదరాబాద్, మార్చి 4:** హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ (మీూా ఘయిు ూఱఅస్త్రష్త్ర) ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# మంత్రి వివేక్ నన్ను చంపుతారేమోనని అనుమానం – బెయిల్‌పై విడుదలైన బాల్క సుమన్

**ఆదిలాబాద్, మార్చి 4: :** మంచిర్యాల జిల్లా కలెక్టర్, డీసీపీ, సీఐ, ఎస్సైలు సహా రెవెన్యూ అధికారులు మంత్రి వివేక్ వెంకటస్వామి విశాఖ కంపెనీ ఉద్యోగులుగా మారిపోయారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను ఇప్పటికైనా పాటించి క్యాతన్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జైలులో తనని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, జైలు నుంచి బయటకు రాకుండా అనేక కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనని వేధించిన మంత్రి వివేక్‌ను ప్రేమిస్తూనే ఉంటానని, వివేక్ తనని చంపుతారేమోనని అనుమానంగా ఉందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో 14 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్న ఆయన ఈరోజు ఉదయం విడుదల అయ్యారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక జరిగే తరుణంలో : గత నెలలో మున్సిపల్ ఫలితాల అనంతరం క్యాతన్?పల్లి మొత్తం 22 స్థానాలకు బీఆర్ఎస్, సీపీఐలు కలిసి 14 దక్కించుకోగా 7 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో మున్సిపల్ ఎన్నిక నిర్వహించే తరుణంలో జరిగిన ఘర్షణలో సుమన్?పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. పలు రకాలుగా లాయర్లు బెయిల్? కోసం ప్రయత్నించగా ఈరోజు సుమన్ విడుదలయ్యారు. ఆయనతో పాటు బీఆర్?ఎస్? పార్టీకి చెందిన మరో ముగ్గురు నేతలు మూల రాజిరెడ్డి, దోమకొండ అనిల్, రామగిరి లక్ష్మణ్ కూడా బెయిల్‌పై విడులయ్యారు. బయటకు రాకుండా కుట్రలు : ఈ సందర్భంలో మాజీ మంత్రి జోగు రామన్న బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో వచ్చ జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్‌కు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. దీంతో జైలు పరిసరాల్లో పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో సంపూర్ణ ఆధికృత కలిగిన బీఆర్ఎస్‌కు పాలకవర్గం పగ్గాలు దక్కకుండా మంత్రి వివేక్ సూచనలకు అనుగుణంగా మంచిర్యాల జిల్లా అధికార యంత్రాంగం మొత్తం సహకరించిందని సుమన్ మండిపడ్డారు.



ఈరోజు తన చిన్నకుమారుడి జన్మదినం ఉన్నందున తనను జైలు నుంచి బయటకు రాకుండా వేర్వేరు కేసులను తెరపైకి తెచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. హోలీ రోజు తన కుటంబం కార్యకర్తలతో కలిసి గడపకుండా ఉండేందుకు కుట్రలు చేశారన్నారు."మా కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి మున్సి పాలిటీని దక్కించుకోవాలని చూశారు. నేనుంటే అది సాధ్యం కాలేదని నన్ను జైల్లో పెట్టి క్యాతన్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్ పదవి వశపరచుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి చూ శారు. అయినా కూడా మా కార్యకర్తలు బలంగా, మొండిగా నిలబడ్డారు. ఇప్పటికైనా సీఎం రేవం త్ రెడ్డి, మంత్రి వివేక్?లు ప్రజా తీర్పును గౌరవించి అర్థం చేసుకోవాలని కోరుతున్నా. రాజ కీయాల్లో వివిధ పార్టీల్లో వ్యక్తులు ఉండటం సహజం. రాజకీయ వైరుధ్యాలుగానే చూడాలి తప్ప వ్యక్తిగతంగా చూడకూడదు. నేను ఎప్పుడు ఎవరితోనూ వ్యక్తిగత శత్రుత్వాలు పెట్టుకోలేదు. కానీ ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ ప్రతిపక్షంలో ఉన్న పార్టీ నాయకులను శత్రువులుగా చూస్తున్నారు. నేను పదేళ్లలో ఒక్కరిని జైలుకు పంపలేదు" –బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే

# నిప్పు రవ్వతో చెలరేగిన మంటలు – బాచుపల్లిలో 33 ఫర్నీచర్ షాపులు దగ్ధం

**హైదరాబాద్ :** బాచుపల్లిలో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నిజాంపేట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగిన ఓ నిప్పు రవ్వ దాదాపు 30కి పైగా కుటుంబాల భవిష్యత్తును బుగ్గిపాలు చేసింది. స్థానికుల కథనం ప్రకారం మొదటగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పు రవ్వ ఏర్పండి అది క్రమంగా మంటగా మారి దగ్గరలోని ఫర్నీచర్ షాప్‌కు అంటుకుంది. అనంతరం పక్కనే ఉన్న మరిన్ని దుకాణాలకు వేగంగా వ్యాపించింది. 33 ఫర్నీచర్ దుకాణాలకు తీవ్ర నష్టం : సోఫాలు మండే స్వభావం ఉన్న వస్తువులకు మంటలు అంటుకుని ఇంకా ఎక్కువగా చేలరేగింది. ఈ ప్రమాదం కారణంగా ఏకంగా 33 ఫర్నీచర్ దుకాణాలు కాలిబూడిదయ్యాయి. ఆ ప్రాంతంలో మొత్తం 43 తాత్కాలిక దుకాణాలు ఉన్న ట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో పలు ద్విచక్రవాహనాలు, సామగ్రి, డబ్బు, బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి."ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్ షాప్స్ కాలిపోయాయి. రోడ్డు పక్కన ఫర్నీచర్ దుకాణాలు పెట్టుకుని తయారు చేస్తుంటారు. షెడ్డు వేసుకుని ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. ప్రమాదం ధాటికి అవి కూడా కూలిపోయాయి. వాటి కింద కూడా కొన్ని మంటలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. కేవలం ఆస్తి నష్టం జరిగింది. ఈ సమ్మర్‌లో వాళ్లు షాప్స్‌కు మధ్యన కొంత గ్యాప్ మెయింటెన్ చేయాలి. అగ్నిమాపక సాధనాలు కూడా పెట్టుకోవాలి " –శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీఎఫ్‌వోమంటల్లో షాపులను చూసి బోరున విలపించిన నిర్వాహకులు : ఒక్కో ఫర్నీచర్ షాప్‌లో సుమారు రూ.30 లక్షల విలువైన సామగ్రి ఉంటుందని దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. సోఫాలు, బెడ్లు, కుర్చీలు, కిటికీలు, తలుపులు, ఇతర కలప వస్తువులు కూడా బూడిదయ్యాయి. కళ్ల ముందే కాలిపోతున్న విలువైన ఆస్తులను కాపా డుకోలేక నిర్వాహకులు బోరున విలపించిన తీరు చూసిన వారిని



కంటతడి పెట్టిస్తుంది. మంగళవారం రాత్రి పదిన్నర తర్వాత ఈ ప్రమాదం అకస్మాత్తుగా సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఆరు ఫైరింజన్లతో మంటలు అదుపు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోడవంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు."స్టార్టింగ్ షాప్ నుంచి మూడో షాప్ దగ్గర కరెంట్ స్తంభం ఉంది. అక్కడి నుంచి నిప్పు రవ్వ పడినట్లు తెలిసింది. నా భార్య చెప్పింది. క్షణాల్లోనే మంటలు మొత్తం వేగంగా వ్యాపించాయి. మొత్తం కాలిపోతుంటే నా భార్య ఏడుస్తూ బయటకు పరుగెత్తింది. మొత్తం 43 షాపుల్లో 33 పూర్తిగా కాలిపోయాయి. వాటిలో ఒక్కో దాంట్లో రూ.30 లక్షల విలువైన సామాగ్రి ఉంటుంది. కొన్ని షాపుల్లో ఇంకా ఎక్కువగా కూడా ఉండే అవకాశం ఉంది" –దుకాణదారుడు"మాకున్నది ఒకటే షాపు. తగలబడిపోతుందని కట్టుబట్టలతో బయటికి వచ్చాం. అన్నీ షాపుల్లో ఎన్ని కాలిపోయాయో ఏమో తెలియదు. కరెంటు వల్లే ఈ ప్రమాదం జరిగింది" –స్థానికురాలు

# హైదరాబాద్ మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం



**హైదరాబాద్, మార్చి 4:** మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


# కొండా మురళీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు



**వరంగల్, మార్చి :** మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పరకాల తమ అడ్డా...వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచే కొండా సురేఖ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.(బుధవారం) గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనంసింహస్వామి జాతరలో కొండా మురళీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ వేదికగా మురళీ మీడియాతో మాట్లాడారు. తన బిడ్డ కొండా సుస్మిత ఎవరినైనా ఎదిరిస్తుందని చెప్పు ొచ్చారు. తనకన్నా కొండా సుస్మిత ధైర్యవంతురాలని తెలిపారు. కార్యకర్తలకు సమస్య వస్తే ఎవర్నీ వదిలిపెట్టదని అన్నారు. ఎంతటివారినైనా ధైర్యంగా ఎదుర్కొంటుందని కొండా మురళీ పేర్కొన్నారు.

# కోట్లు వెచ్చించి భవనాల నిర్మాణం వినియోగంలోకి తేవడంలో అధికారుల జాప్యం

**హైదరాబాద్ :** ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ సొంత భవనాల్లోకి మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలి సిందే. వేలల్లో, లక్షల్లో చెల్లిస్తున్న అద్దెలను ఆదా చేయడం అం దులోని దీని ప్రధాన ఉద్దేశం. కానీ వనపర్తి జిల్లాలో కోట్లు వెచ్చి ంచి ప్రారంభించిన భవనాలను మాత్రం ఇప్పటికీ విని యోగంలోకి తీసుకురాకుండా అధికారులు తీవ్రమైన కాల యాపన చేస్తున్నారు. సమీకృత కూరగాయలు, మాంసం మార్కె ట్, ఉర్దూఘర్, షాదీ ఖానా, టౌన్ హాల్ లాంటివి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తైనా అవి ఇప్పటికీ మిగిలిపోతున్నాయి.వనపర్తి జిల్లా కేం ద్రంలోని సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్‌కు సంబ ంధించిన నిర్మాణం దాదాపు రెండున్నరేళ్లలో పూర్తైంది. ఇప్పటికీ సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురాలేదు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి అద్దెకు భారీ మొత్తంలో 81 దుకాణాల ఏర్పాటుకు సామర్థ్యం ఉంది. వాటికి అద్దెలు నిర్ణయించి టెండర్లు కూడా పిలిచారు. సుమారు 450 మంది పేర్లు నమోదు చేసు కున్నా, తీసుకోవడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. విస్తీర్ణాన్ని బట్టి రూ. 3 వేల నుంచి నుంచి మొదలుకొని ఏడువేల వరకు అద్దెలు నిర్ణయించినా ఆ అద్దెలతో దుకాణాలు నడిపేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. అద్దెలు తగ్గించాలని



ప్రభుత్వానికి నివేదించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటి చెబుతోంది."కిరాయి ఎక్కువగా ఉండటంతో ప్రజలు వాటిని తీసుకోవడానికి ప్రజలు సుముఖంగా లేరు. కింద ఉండే షాపులకు 3 వేలు, పైన ఉండే దుకాణాలకు 2 వేలు, బాంక్వెట్ హాల్?కు ఒక రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు అద్దె ప్రాతిపదికన ఇవ్వాలని 5 నెలల క్రితమే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాం. దీనిపై సరైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి గారు కూడా హామీ ఇచ్చారు" –శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన షాధీ ఖానా రూ. 2 కోట్ల 80 లక్షలు వెచ్చించి సకల సదుపాయాలతో నిర్మించారు. వినియోగంలోకి మాత్రం తీసుకురాలేదు. దీంతో షాదీ ఖానా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. తలుపులు, నల్లాలు, ఇతర నిర్మాణ సామాగ్రిని అగంతకులు ఎత్తుకెళుతున్నారు. బయట ఫంక్షన్ హాళ్లలో వివాహాలు చేసుకోవాలంటే చిన్న హాలుకైనా వేలల్లో అద్దెలు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలు పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకోవడానికి వీలుగా ఆ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరుతున్నారు. తాళాలు వేసి అలంకార ప్రాయంగా : వనపర్తి పట్టణం నడిబొడ్డున రూ. 5.75 కోట్లతో గతంలోనే టౌన్ హాల్ నిర్మాణం పూర్తైంది. వనపర్తి అంటేనే అనేక కళలకు, కళాకారులకు పెట్టిన పేరు. అలాంటి వాళ్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చుకోవడానికి, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల నిర్వాహణకు వీలుగా పట్టణ ప్రజలకు అందుబాటులో ఓ భవన నిర్మాణం చేపట్టారు. పట్టణంలో వాహనాల రద్దీని తగ్గించేందుకు బైపాస్ నిర్మాణం, ఐటీ పరిశ్రమల్ని ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పించేందుకు ఐటీ పార్కు, పాలిటెక్నిక్ కళశాల భవనాల ఆధునీకరణ, నూతన భవనాల నిర్మాణం ఇలా చాలా పనులు గత ప్రభుత్వ హయాంలో మంజూరైనా ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన భవనాలను వితీసుకురోవాలని స్థానిక ప్రజలు కోరుతన్నారు. ఇప్పటికైనా ఆ దిశగా అడుగులు పడతాయా లేదా అనేది వేచి చూడాల్సిందే.

# చేనేత సమస్యలను పరిష్కరించాలి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 04 :** చేనేత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మున్సిపల్ చైర్మన్ శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు, భువనగిరి, ఆలేరు, నల్లగొండ ప్రాంతాల్లో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని తెలిపారు. చేనేత భరోసా ఇప్పించాలని, చేనేత సొసైటీలకు రుణమాఫీ చేయించాలని కోరారు. చేనేత సంఘాలను బలోపేతం చేస్తే కార్మికులకు ఉపాధి కలిగి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు తడక గౌరీ శంకర్, గంజి కూరపాటి బాబు, రుద్ర సూర్యప్రకాష్, జోగు శ్రీను, కొంగరి ప్రకాష్, మెరుగు శశికళ పాల్గొన్నారు.

# కర్ల రాజేశ్ మృతిపై విచారణ జాప్యం

**నీలగిరి, మార్చి 04 :** పోలీస్ లాకప్ డెత్ లో మరణించిన కర్ల రాజేశ్ మృతిపై కొనసాగుతున్న విచారణలో జాప్యం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధ్ వారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, విచారణ అధికారి, డీఎస్పీ జి.రవిని ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ.. విచారణ అధికారిగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అవుతున్నా రాజేశ్ కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేదన్నారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒత్తిడి మేరకే రీ పోస్టుమార్టం జరిగిందన్నారు. ఇక దాని రిపోర్టు ఎప్పుడు వస్తుందో కూడా తెలియదన్నారు. ఇప్పటికైనా అధికారులు కేసు విచారణ వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే ఆదివారం వరకు పూర్తిస్థాయి విచా రణ చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారని కృష్ణ మాదిగ వెల్లడించారు.



అయితే విచారణ ఆల స్యం చేస్తే వదిలేస్తారని డిపార్ట్‌మెంట్ అధికారులు అనుకుంటే అది పొరపాటేనని, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా విచారణ చేసే అధికారులు నల్లగొ ండ జిల్లాలో ఉన్నారు కావునా ఆ ఉద్యమాన్ని ఇక్కడ కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకే నాలుగు రోజులు ఎదురు చూసి సోమవారం తర్వాత ఉద్యమాన్ని మరింత పటిష్టంగా నిర్వహిస్తామని ఆయ న తెలిపారు. రాజ్యసభలో కూడా ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పిం చాలన్నారు. రాజ్యసభ సీటు మాదిగలకే ఇవ్వాలిప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుండి భర్తీ చేయనున్న రాజ్యసభ సభ్యుల ఎంపికలో మాదిగలకు ఒక సీటు కేటాయించాలని పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.

# బియ్యం కోసం క్యూ లైన్ల తిప్పలు తప్పినట్టే


**హైదరాబాద్ :**తెలంగాణలోని కోటి మందికి పైగా ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఎండలు ముదురుతున్న వేళ, పేద ప్రజలు ప్రతి నెలా రేషన్ షాపుల ముందు గంటల తరబడి క్యూలో నిలబడి ఇబ్బంది పడకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఏప్రిల్ నెలలోనే పంపిణీ చేయాలని నిర్ణయించారు. దీనివల్ల వేసవి తాపం నుంచి ప్రజలకు పెద్ద ఉపశమనం లభించనుంది.తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మూడు నెలల కోటా ఒకేసారి ఇవ్వనుండటంతో, కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికీ 18 కిలోల బియ్యం అందుతాయి. ఉదాహరణకు, ఒక



ఇంట్లో నలుగురు సభ్యులు ఉంటే, ఆ కుటుంబానికి ఏకంగా 72 కిలోల సన్నబియ్యం ఒకేసారి వస్తాయి. దీనివల్ల వేసవి సెలవులకు ఊర్లకు వెళ్లే వారికి లేదా ఎండ తీవ్రత వల్ల బయటకు రాలేని వారికి బియ్యం నిల్వల విషయంలో ఎటువంటి ధీమా ఉంటుంది.దీనివల్ల సర్వర్ సమస్యలు వచ్చి పంపిణీ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు కలగకుండా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే పనిలో పౌర సరఫరాల శాఖ నిమగ్నమైంది.త్వరలోనే ఈ పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను, తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఏప్రిల్ నెలలోనే మూడు నెలల బియ్యం చేతికి వస్తుండటంతో పేద కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు, లబ్ధిదారులకు పదే పదే షాపుల చుట్టూ తిరిగే పని తప్పుతుంది.

# భూమి ఇచ్చేందుకు సిద్ధం పంచగ్రామాల సమస్యలపై మంత్రి ఆనం

**అమరావతి, మార్చి 4:** సింహాచలం దేవస్థానం పరిసరాల్లోని పంచగ్రామాల సమస్యపై విశాఖపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో ప్రశ్నించారు. దశాబ్దాలుగా ఈ సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. పంచగ్రామాలు ఐదు వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్నాయని తెలిపారు. 1996లో అప్పల సూర్యనారాయణ ఆధ్వర్యంలో హౌస్ కమిటీ ఏర్పాటు చేశారని... ఆ తర్వాత 2000లో 578 జీఓ, 2019లో 229 జీఓలు జారీ చేశారన్నారు. పంచగ్రామాల్లో రైతుల సమస్యలతో పాటు ఇళ్లు నిర్మించుకున్న వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన సభలో తెలిపారు.ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో 100 రోజుల్లో సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 100 గజాల లోపు స్థలం ఉచితంగా ఇచ్చేలా, అంతకంటే ఎక్కువ ఉంటే డబ్బు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అయితే కొందరు కోర్టుకు వెళ్లడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే చరిత్ర క్షమించదన్నారు. రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రులు




కూర్చొని తక్షణం ఈ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.ఈ ప్రశ్నకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానమిస్తూ... గతంలో అసెంబ్లీ హౌస్ కమిటీ, మంత్రివర్గ ఉపసంఘాలు నివేదికలిచ్చాయని తెలిపారు. వాటి ఆధారంగా జీఓలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించే ఆలోచనలో ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో సమగ్ర విధానం రూపొందించిందని వివరించారు. కొందరి భూములు క్రమబద్ధీకరించిన తర్వాత మళ్లీ కోర్టుకు వెళ్లడంతో సమస్య తలెత్తిందని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాదాయ, రెవెన్యూ శాఖలను సమావేశపరిచి పరిష్కారం చూడాలని సీఎం సూచించారని తెలిపారు.సర్వే పూర్తి చేసిన తర్వాత 12,410 నివాసాలు ఉన్నట్లు తేలిందని, వాటన్నింటినీ క్రమబద్ధీకరించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయని మంత్రి వివరించారు. అంతే విలువైన భూమిని సింహాచలం ఆలయానికి ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించగా.. సింహాచలం ట్రస్టు సమ్మతించిందని మంత్రి తెలిపారు. భూమి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఈ విషయాలను హైకోర్టుకు అఫిడవిట్ రూపంలో అందజేశామని చెప్పారు. హైకోర్టు ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

## 30 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు.. నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్: హోంమంత్రి

**అమరావతి, మార్చి 4:** ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు రావటంతో మార్పులు అవసరమైనట్లు చెప్పారు. ఈ సవరణ ద్వారా భవన నిర్మాణ అనుమతులను జాతీయ నిబంధనల మేరకు సవరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.అగ్నిమాపక పరికరాలు లేని భవనాలపై జరిమానాలను భారీగా పెంచుతున్నట్లు మంత్రి తెలిపారు. నిర్దేశిత కాలపరిమితి ప్రకారం అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, అగ్నిమాపక పరికరాల ఆధునీకరణకు ప్రాధాన్యం ఇచ్చేలా చట్టంలో సవరణ చేసినట్లు తెలిపారు. వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి చేస్తున్నామన్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో అత్యవసర మార్గాలు, అగ్నిమాపక పరికరాలతో పాటు తగిన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అనిత పేర్కొన్నారు.సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం, ఆధునిక రక్షణ విధానాలపై అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు 21 నుంచి 30 రోజుల్లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిఉల్లంఘిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత హెచ్చరించారు. ఈ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.




## నా ఆస్తులపై దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు: అంబటి రాంబాబు

**గుంటూరు జిల్లా, మార్చి 4:** కూటమి ప్రభుత్వం తనపై, తన కుటుంబంపై చేసిన పాశవికమైన దాడి అందరూ చూశారని మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు పేర్కొన్నారు. తనపై దాడి చేసిన వారు మినహా.. రాష్ట్ర ప్రజలు దీనిని దారుణమైన సంఘటనగా పరిగణించారని చెప్పుకొచ్చారు. తన ఆస్తులపై కూడా దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తనకు సత్తెనపల్లిలో 22 ఎకరాల పొలం ఉందని.. ఆ పొలానికి కూడా సర్వే పేరుతో నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు. ఇవాళ(బుధవారం) గుంటూరు వేదికగా మీడియాతో అంబటి రాంబాబు మాట్లాడారు.తన పొలాన్ని సర్వే చేయాలని ఎమ్మార్వో కార్యాలయం నుంచి తనకు నోటీసులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ తనిఖీ చేయమని చెప్పారని వారు తనకు చెప్పారన్నారు. తన పొలంలో స్విమ్మింగ్ పూల్, గెస్ట్ హౌస్ ఉందని.. సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు పని ఏమి లేదా అని ప్రశ్నించారు.నా ఆస్తుల మీద పడ్డారు..వారు తన ఆస్తుల మీద పడ్డారని... తాను లీగల్‌గా కొన్న స్థలమని చెప్పుకొచ్చారు. తాను వేరే వారి నుంచి పొలం కొనుక్కునే ముందే అందులో చిన్న బావి, పెంకుటిల్లు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి అధికారం శాశ్వతం కాదన్నారు. తన దగ్గర దాపరికాలు ఏమి ఉండవని.. చంద్రబాబు, లోకేశ్ తన పొలం చూస్తాను అంటే రావాలని అన్నారు. తనను భయపెట్టాలని వారు అనుకుంటున్నారని.. రేపు గుంటూరులో తమ ఇంటికి కూడా నోటీసులు ఇస్తారేమోనని అంబటి రాంబాబు పేర్కొన్నారు.



# పంట మార్పిడి అవసరం.. డిమాండ్‌కు అనుగుణంగా సాగు చేయండి: మంత్రి

అమరావతి, మార్చి 4: ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా రాష్ట్రంలో వివిధ సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా వరి రైతులకు నష్టాలు, సేంద్రీయసాగు ప్రత్యామ్నాయ పంటలపై ఎమ్మెల్యేలు నడికుడితి ఈశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. నీరు కనిపిస్తే చాలు రైతులు వరి పంట వేస్తున్నారని తెలిపారు. రైతులు వరి నుంచి ఇతర పంటల వైపు మారకపోతే నష్టాలు తప్పవన్నారు.ప్రస్తుతం వరి ద్వారా ఎకరాకు రూ.6 వేల మాత్రమే ఆదాయం వస్తుందని, అదే సమయంలో కంది ద్వారా రూ.26 వేలు, మినుములు రూ.21 వేలు, జొన్న ద్వారా రూ.16 వేల ఆదాయం సాధ్యమని వివరించారు. ప్రత్యేకంగా పామాయిల్ పంటపై దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పామాయిల్ సాగు చేస్తే ఎకరాకు రూ.1.60 లక్షల ఆదాయం వస్తుందని తెలిపారు. అందుకే పామాయిల్ పంట పండించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.పంట వైవిధ్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, భూసారం పెంచటానికి సూక్ష్మ పోషకాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆమోదించిన విత్తనాలను మాత్రమే సాగు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, మార్కెట్ డిమాండ్ ఆధారంగా వరి రకాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రాధాన్య రకాల విత్తనాలను రాయితీపై అందజేస్తున్నామని వెల్లడించారు. సాగునీటి భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి. పంట మార్పిడి కోసం 15 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి జిల్లాల్లో వరి తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, కానీ ఇతర ప్రాంతాల్లో పంట మార్పిడి అవసరమని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. కౌలు రైతులకు కూడా రుణాలు అందేలా చర్యలు తీసుకున్నామని, మొక్కజొన్న పంట కొనుగోళ్లకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.




## ఏపీ శాసనమండలిలో రెండు కీలక బిల్లులకు ఆమోదం

**అమరావతి, మార్చి 4:** ఏపీ శాసనసభ ఆమోదించిన రెండు కీలక బిల్లులకు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అసైన్డ్ భూముల సవరణ బిల్లు-2026 , ఏపీ గ్రామ వార్డు సచివాలయాల సవరణ బిల్లు 2026కు శాసనమండలిలో ఆమోదం లభించింది. ఈ సందర్భంగా అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లుపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో మాట్లాడారు. అసైన్డ్ భూముల చట్ట సవరణకు శాసన మండలి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. గత గురువారం శాసనసభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిందన్నారు. ఈ చట్ట సవరణ ద్వారా అసైన్డ్ భూములను క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు లీజు ద్వారా కేటాయించే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు.ఎకరాకు ఏడాదికి రూ.31 వేలు లీజు రేటు నిర్ణయించారని.. ప్రతి రెండేళ్లకు 5 శాతం వరకు లీజు మొత్తం పెంచే విధంగా సవరణ చేసినట్లు తెలిపారు. అసైనీ దారులకు ఈ లీజు ద్వారా నికరమైన ఆదాయం లభిస్తుందన్నారు. బంజరు భూములు, చౌడు భూములుగా ఉన్న అసైన్డ్ భూములకు స్థిరమైన ఆదాయం వస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు క్లీన్ ఎనర్జీ చాలా కీలకమని మంత్రి చెప్పారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కొన్ని చోట్ల అసైన్డ్ భూములు అవసరమవుతాయని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అసైనీదారుల పూర్తి అనుమతితోనే లీజుకు తీసుకుంటామని వెల్లడించారు. ట్రై-పార్టీ అగ్రిమెంట్ ద్వారా వారికి పూర్తి స్థాయి రక్షణ కల్పిస్తామని అన్నారు. ఈ చట్ట సవరణతో రూ.10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.అలాగే, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల సవరణ బిల్లు-2026కు కూడా శాసనమండలి ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాలను 'స్వర్ణ గ్రామం', 'స్వర్ణ వార్డు'లుగా మార్చే సవరణకు ఆమోదం లభించింది.



## ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే మా లక్ష్యం

**అమరావతి, మార్చి 4:** ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి బాధిత కుటుంబాలను ఆదు కునేందుకు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ (బుధవారం) ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025 సెప్టెంబర్ 27వ తేదీన అసెంబ్లీలో ఈ బిల్లు ఆమోదించి శాసనమండలికి పంపించామని ప్రస్తావించారు. అక్కడ బిల్లు ప్రవేశపెట్టలేదని. వంద రోజులు దాటడంతో మళ్లీ బిల్లు అసెంబ్లీకి వచ్చిందని చెప్పుకొచ్చారు. 1996లో చంద్రబాబు సీఎం అయ్యాక ఫ్యాక్షన్ రాజకీయాలపై యుద్ధం ప్రకటించారని గుర్తుచేశారు.164 మంది కార్యకర్తలను చంపేశారు..2004 తర్వాత దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 164మంది తెలుగుదేశం కార్యకర్తలను దారుణంగా చంపేశారని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను పరామర్శించి వెళ్లే లోపే మరో హత్య జరిగిన పరిస్థితి ఉండేదని తెలిపారు. ఈ హత్యలకు గురైన వారి పిల్లలను చదివించేందుకు ఎన్టీఆర్ స్కూల్లో ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆ పిల్లలు ఫ్యాక్షన్‌లోకి వెళ్లకుం డా మంచి భవిష్యత్తు ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించిందని అన్నారు. 2019 నుంచి 2024 మధ్యలో కూడా ఇలాంటి హత్యలు చాలా జరిగాయని ప్రస్తావించారు. బీసీ వర్గానికి చెం దిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12వ తేదీన దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన నిలబడ్డారని.. ప్రజల కోసం పోరాడారని కీర్తించారు.చంద్రయ్యను గొంతు కోసి చపారు..చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వటం కోసం కూటమి పార్టీలు సమ్మతించాయని తెలిపారు. గతంలో శాసనసభలో ఈ బిల్లుకు ఆమోదం లభించినా. శాసనమండలి దాన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. కనీసం బిల్లుని తిరస్కరించినా.. మనం అసెంబ్లీలో ఆమోదిం చుకునేవాళ్లమని తెలిపారు. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇచ్చే బిల్లును అసెంబ్లీలో ఆమోదించాలని, ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి... ఇలాంటి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి నారా లోకేశ్ కోరారు.



# ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా తిరుపతి

**తిరుపతి :** పాతికేళ్ల కిందట వరకు అప్పటి రద్దీకి తగ్గట్టుగా తిరుపతి మీదుగా 20 రైళ్లు రాకపోకలు సాగించేవి. తర్వాత తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు సామాన్య ప్రయాణికుల సంఖ్య అమాంతంగా పెరిగింది. ఈ రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్య పెంచాల్సి వచ్చింది. దేశంలోని ప్రధాన నగరాల నుంచి తిరుపతి మీదుగా వెళ్లే రైళ్ల సంఖ్యను ఏటా పెంచుతూ వచ్చారు. ప్రస్తుతం రోజుకు 102 రైళ్లు నడుస్తున్నాయి. రైల్వే స్టేషన్ పలుమార్లు ఆధునికీకరించినా ప్రయాణికులకు అనుకూలంగా లేదు.స్థలాభావంతో సౌకర్యాల కొరతగానే ఉంటోంది. స్టేషన్ నుంచి బయటకు రావడానికి, లోపలకు వెళ్లడానికి అవస్థలు ఎదుర్కొంటున్నారు. వారాంతంలో, సెలవుల్లో అయితే మరిన్ని కష్టాలు తప్పవు. ఈ సమస్యలను ప్రత్యక్షంగా చూసిన కేంద్ర పెద్దలు స్పందించి చర్యలు చేపట్టారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని రైల్వేస్టేషన్ రూపురేఖలు మార్చాలని సంకల్పించారు. ఆ దిశగా నిర్మాణ పనులు మొదలుపెట్టారుఅదనంగా ఐదు ప్లాట్‌ఫామ్స్..ప్రస్తుతం ఆరు ప్లాట్‌ఫామ్స్, ఐదు ఫిట్‌లైన్లు (మరమ్మతులు, చెక్కింగ్, స్టీరింగ్ ట్రాక్స్) ఉన్నాయి. రోజూ 182 రైళ్లు రాకపోకలు సాగిస్తుండటంతో ప్లాట్‌ఫామ్స్ కొరత కారణంగా ఊరు బయటనే పలురైళ్లు కాసేపు ఆగాల్సి వస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పుడు ఫిట్‌లైన్లను తిరుచానూరు రైల్వేస్టేషన్‌కు తరలించే ప్రతిపాదన ఉంది. తర్వాత ఫిట్‌లైన్ల స్థానంలో మరో ఐదు ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి రానున్నాయి. మొత్తం ప్లాట్‌ఫామ్స్ 11కు పెరుగుతాయి.తిరుపతి రైల్వేస్టేషన్ ప్రపంచస్థాయి ఏర్పాట్లతో ఉత్తర, దక్షిణ దిశల్లో రెండు బారీ భవనాలు, స్టేషన్ ప్లాట్‌ఫామ్స్ ఆధునికీకరణ లిఫ్టులు, ఎస్కలేటర్లు వంటి అత్యాధునిక సౌకర్యాలు కల్పించడానికి రూ.321కోట్లు కేటాయించారు. ఈ క్రమంలో 2022 మే నెలలో ప్రారంభించిన పనులు కొలిక్కి వచ్చాయి. రైళ్ల రాకపోకలకు ప్రయాణికుల సంచారానికి ఎలాంటి ఆటంకం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే నిర్మాణాలు కొనసాగించారు. దక్షిణదిశ భవనం దాదాపు పూర్తి కావచ్చింది. ప్రస్తుతం తుదిమెరుగుల పనులు జరుగుతున్నాయి. కొరత వసులు కూడా రాత్రింబవళ్లు పూర్తిచేసి మార్చిలో అందుబాటులోకి తేవాలని రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పుడిప్పుడే పనుల్లో వేగం పుంజుకున్న ఉత్తర దిశ భవనం డిసెంబరులో అందుబాటులోకి రానుందని రైల్వేఅధికార యంత్రాంగం ద్వారా తెలుస్తోంది.ప్రపంచస్థాయి సౌకర్యాలు. నూతనంగా అందుబాటులోకి రానున్న తిరుపతి రైల్వేస్టేషన్ పూర్తిగా సీసీ టీవీ సెక్యూరిటీ పరిధిలో ఉంటుంది. స్టేషన్ విస్తీర్ణం దీటుగా ఆర్పీఎఫ్ బలగాల పెంపు, స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యాలు, 20 కేవీ విద్యుత్ ఉత్పత్తికి రెండు భవనాలపై సోలార్ వ్యవస్థ ఏర్పాటు, అన్ని ప్లాట్‌ఫామ్స్‌కు కలిపి మొత్తం 26 లిఫ్టులు, 24 ఎస్కలేటర్లు వర్షపు నీరు నేరుగా భూమిలోకి ప్రవేశించేలా ప్రత్యేక ఏర్పాట్లు కలవు.రెండు ఎయిర్ కాన్ కోర్సులు..దేశంలోనే భోపాల్ తర్వాత తిరుపతి రైల్వేస్టేషన్‌లోనే ప్రయాణం కాలక్షేపం కోసం రెండు ఎయిర్ కాన్ కోర్సులు ఏర్పాటు చేస్తున్నారు. రైళ్ల కోసం నిరీక్షించే ప్రయాణికుల సౌకర్యార్థం ట్రాక్స్‌కు ఇరువైపులా ఉన్న ఉత్తర, దక్షిణ భవనాల వరకు 61 మీటర్ల పొడవు, 12 వెడల్పుతో దీనిని నిర్మించారు. ఇందులో రూఫ్‌ప్లాజ్, మరుగుదొడ్లు, కుర్చీలు, విశ్రాంతి బల్లాలు వంటి సకల సదుపాయాలు కల్పించారు. వీటికి లిఫ్టులు, ఎస్కలేటర్లను అనుసంధానించారు. రైళ్లు వచ్చిన సమయానికి ప్రయాణికులు అక్కడి మంచి ప్లాట్‌ఫామ్స్‌కు చేరుకోవచ్చు.మల్టీలెవల్ కార్ పార్కింగ్..నూతన రైల్వేస్టేషన్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రస్తుతమున్న రైల్వేటిక్కెట్ బుకింగ్, కార్యాలయాల భవనాన్ని కూల్చి వేయనున్నారు. దానిస్థానంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించనున్నారు. ఐదు అంతస్తుల్లో రెండు కార్ పార్కింగ్, రెండు వెయిటింగ్ హాల్స్ చివరి అంతస్తులో కార్యాలయాలు, విశ్రాంతి గదులు, క్లాక్‌రూమ్స్, లాకర్స్, రన్నింగ్ రూమ్స్, ఉద్యోగుల రెస్ట్‌రూమ్స్, మెడిటేషన్, డైనింగ్, సెమినార్ హాల్స్ ఏర్పాటు చేయనున్నారు.





## వేట్లపాలెంలో పేలుడు ఘటనలో 25కి చేరిన మృతులు

**కాకినాడ, ఫిబ్రవరి 04:** వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ప్రమాద ఘటనలో మరొకరు మరణించారు. బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) కన్నుమూశారు. దీంతో ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని పోలాల మధ్య ఏర్పాటు చేసిన కేంద్రంలో బాణసంచాను కార్మికులు తయారు చేస్తున్నారు. ఫిబ్రవరి 28వ తేదీన బాణసంచా కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ ఇద్దరు లోవరాజు, వీర శ్రీను.. మంగళ, బుధవారాల్లో మరణించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మరోవైపు ఈ ప్రమాద ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, ఈగల్ ఐజీ రవికృష్ణ నేతృత్వంలో ఈ కమిటీని నియమించింది. ఈ ప్రమాద ఘటనకు బాధ్యులను గుర్తించాలని జారీ చేసిన ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ ప్రమాద ఘటనపై నెల రోజుల్లో నివేదిక అందజేయాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.



# మాది పాలు తేనె సంబంధం

బెంగళూరు: డీకే శివ కుమార్‌తో తనది పాలు, తేనె సంబంధం అని తమ నెవరూ విడదీయలేరని సీఎం సిద్దరామయ్య అన్నారు. ఉపముఖ్యమంత్రి డీకేపై నిఘా పెట్టేందుకు ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని ప్రతిపక్షనేత అశోక్, కేంద్రమంత్రి కుమారస్వామి ఆరోపణలపై సీఎం మండిపడ్డారు. తానెందుకు డీసీఎం ఫోన్ ట్యాప్ చేస్తానన్నారు. మేమిద్దరం బాగున్నామని, మా బంధం చెడపకండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను దొంగనై ఇతరులను నమ్మడం లేదనే సామెతలా....డీకే శివకుమార్ ఫోన్ నేనెందుకు ట్యాప్ చేస్తా ..?కేంద్ర మంత్రి కుమారస్వామిపై సీఎం సిద్దరామయ్య ఆగ్రహం ఇవో అసంతృప్తి వ్యాఖ్యలన్నారు. ఆరోపణలపై సీఎం ఒక ప్రకటన విడుదల చేశారు.తనతో డీకే శివకుమార్ సంబంధం బాగుందని, వారు ఎంతగా పులుపు నింపాలన్నా సాధ్యం కాదని, మాది పాలూ, తేనెలాంటి సంబంధం అన్నారు. ఆరోపణలు చేసినవారు ఒకరు ముఖ్యమంత్రి, మరొకరు డీసీఎం, హోం మంత్రిగా వ్యవహరించిన వారన్నారు. ఇంటెలిజెన్స్ వారి పాలనలోనూ ముఖ్యమంత్రి వద్దే ఉండేదని, ప్రస్తుత ఆరోపణలు వారి అనుభవమా అని ప్రశ్నించారు. మాది ప్రజాస్వామ్యం కల్గిన కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రధాని ఎదుట నోరు తెరిచేందుకు, కాళ్లు, చేతులు వణికేలాంటి బీజేపీ కాదని, కుటుంబ ఆధిపత్యం కల్గిన జేడీఎస్ కూడా కాదన్నారు.మా ఎమ్మెల్యేలు ఎవరూ నాకూ లేదా డీసీఎం డీకే శివకుమార్‌కు అనుచరులు కాదని, అందరూ కాంగ్రెస్ వారే అన్నారు. పార్టీ క్రమశిక్షణకు అనుగుణంగా వ్యక్తిగత అభిప్రాయంతోపాటు విందుల్లో పాల్గొనే స్వాతంత్ర్యం వారికి ఉందన్నారు. మా పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని నేను లేదా డీకే శివకుమార్ శిరసా వహిస్తామన్నారు. శివకుమార్ ఒక క్రమశిణ కల్గిన కాంగ్రెస్ వాది అని, తప్పుడు కేసులతో జైలుకు పంపినా భయపడింది లేదన్నారు. ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా కాంగ్రెస్ వారికి కట్టుబడ్డారన్నారు. ఆపరేషన్ కమల, రిసార్టు రాజకీయాలు, తప్పుడు ఆరోపణలు ఎవరి కాలంలో జరిగాయనేది పరిశీలించుకోవచ్చునన్నారు. 2018లో కుమారస్వామి సీఎంగా ఉన్నప్పుడు ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానం ద నాథస్వామి ఫోన్ ట్యాపింగ్ చేశారని, ప్రస్తుత రాజకీయ మిత్రుడు విజయేంద్ర ఆరోపిం చారన్నారు. దర్యాప్తు చేసిన సీబీఐ కేవలం ఒక స్వామిజీది కాదని, ఏడుగురు మఠాధిపతుల ఫోన్లు ట్యాపింగ్ అయినట్టు తెలిపిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు సీఐబీ, ఐటీ, ఈడీలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఎవరికి ఉన్నాయన్నారు. కుమారస్వామికి ఈ గూఢచర్య పాఠాలు తండ్రి చెప్పి ఉండవచ్చునన్నారు. దేవేగౌడను కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిని చేస్తే అప్పటి పార్టీ అధ్యక్షుడు సీతారాం కేసరికి వ్యతిరేకంగా గూఢచర్యం జరిపినందుకే కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకుందన్నారు. కుమారస్వామి, అశోక్ కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలన్నారు.



# రాజీనామా దిశగా నితీశ్ కుమార్.. రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం

పాట్నా: బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశాలున్నాయని, నితీశ్ తనయుడు నిషాంత్ కుమార్ బిహార్ ఉప ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జరుగుతోంది. తద్వారా నితీశ్ కుమార్ స్థానంలో బీజేపీ తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉందని చెబుతున్నారు.కాగా, నిషాంత్ కుమార్‌ను రాజ్యసభకు నామినేట్ చేయవచ్చనే ప్రచారం కూడా ఇంతకుముందు జరిగింది. అయితే ఇంతవరకూ ఆయన అభ్యర్థిత్వానికి సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్లు సిద్ధం కాలేదు. నిషాంత్ కుమార్ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టడం ఖాయమని మాత్రం జేడీయూ వర్గాలు చెబుతున్నాయి. బిహార్‌లో 5 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జేడీయూ రెండు స్థానాలకు గెలుచుకునే అవకాశం ఉంది. జేడీయూ శాసనసభా పక్షం కూడా గురువారంనాడు సమావేశమవుతోంది. ఈ సమావేశంలో నితీశ్ కేంద్రంలో ప్రధాన పాత్ర పోషించడానికి అంగీకరించే విషయంపై చర్చ జరగవచ్చని తెలుస్తోంది.ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200 సీట్లకు పైగా స్థానాలను గెలుచుకుని విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. మిత్రపక్షమైన జేడీయూ 85 స్థానాలతో రెండో స్థానంలోనూ, లోక్‌జన్‌శక్తి పార్టీ (రామ్‌విలాస్) 19 స్థానాలతో మూడో స్థానంలోనూ నిలిచాయి.




# యుద్ధం ఎఫెక్ట్: సముద్ర మార్గాల్లో చిక్కుకుపోయిన 37 భారత నౌకలు, 1,109 మంది నావికులు

న్యూ ఢిల్లీ :పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు 37 భారత నౌకలు నిలిచిపోయాయి. వీటిలో 1,109 మంది నావికులు ఉన్నట్లు కేంద్ర వర్గాలు తెలిపారు.వీటిలో కొన్ని నౌకలు ముడి చమురు, ాచీ+ని ఇండియన్? పోర్ట్?లకు రవాణా చేస్తున్నాయి. మరి కొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయి. కాగా, హర్మూజ్ జలసంధి మూసివేయడంతో రవాణాకు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించారు.భారత్ తన చమురు అవసరాల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 37 నౌకల్లో అత్యధిక శాతం ముడి చమురును, ఎల్ఎన్‌జీని తీసుకొస్తున్నాయి. మరికొన్ని నౌకలు పెట్రోలియం ఉత్ప త్తులను తీసుకురావడానికి గల్ఫ్ దేశాల వైపు వెళ్తుండగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నౌకల రాకపోకలు ఆగిపోవడం వల్ల రాబోయే రోజుల్లో దేశీయంగా ఇంధన ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.క్విక్ రెస్పాన్స్ టీమ్? ఏర్పాటుసముద్ర మార్గాల్లో తీవ్రతను గమనించిన కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కేంద్ర షిప్పింగ్, ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విక్ రెస్పాన్స్ టీమ్?ను ఏర్పాటు చేశారు. ఇది వివిధ అథారిటీల మధ్య సమన్వయం చేస్తూ, నావికులు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ఈ టీమ్ అందించనుంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) నిరంతరం షిప్పింగ్ కంపెనీలతో టచ్‌లో ఉంటూ నౌకల కదలికలను ట్రాక్ చేస్తుంది. నావికుల కుటుంబాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీల (ఆర్పీఎల్ఎస్) అందుబాటులోకి తెచ్చారు.భారత మిషన్లతో సన్నిహిత సమన్వయంఇదిలా ఉండగా, కేంద్రం నౌకాదళాన్ని కూడా అప్రమత్తం చేసింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు 'ఆపరేషన్ సంకల్ప్' వంటి చర్యలను వేగవంతం చేసే ఆలోచనలో ఉంది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ (×ఖీజ-×ూ=), గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.ఇదిలా ఉండగా, హర్మూజ్? జలసంధి మూసివేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. ప్రపంచ ఇంధన సంఫరాకు కీలక మార్గమైన జలసంధి గుండా ప్రయాణించే చమురు ట్యాంకర్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా తక్షణ చర్యలు చేపడుతుందని ఆయన అమెరికా ప్రభుత్వ రంగానికి చెందిన 'యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)' ద్వారా గల్ఫ్ ప్రాంతంలో ప్రయాణించే అన్ని నౌకలకు 'పొలిటికల్ రిస్క్ ఇన్సూరెన్స్' అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# దంతాల్లో చిప్ పెట్టి.. ట్రాఫిక్ ట్రాక్ చేసి ఖమేనీ హత్యకు ఏడాదిగా నిఘా వర్గాల పక్కా ప్లాన్

టెహ్రాన్ : ఒక దేశ అధ్యక్షుడు ఎక్కడ ఉన్నాడు, అతను ఎక్కడికి వెళుతున్నాడు, ఏం చేస్తున్నాడు, అతని వెంట ఎవరున్నారు? అన్న వివరాలు తెలుసుకోవడం అంత సులభం కాదు. అదీ కూడా యుద్ధ సమయంలో, ప్రాణాలకు ఆపాయం ఉందన్న హెచ్చరికలు ఉన్నప్పుడు మరింత కష్టం. అయితే ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా ఖమేనీని హతమార్చేందుకు ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా నిర్వహించి వంద శాతం విజయం సాధించాయి అమెరికా-ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సీఐఏ, మొస్సాద్‌లు. వాటిని అంతే కచ్చితంగా అమలు చేశాయి వాటి వైమానిక దళాలు. అయితే ఖమేనీని హతమార్చడం అన్న ఆపరేషన్ వెనుక ఏండ్ల తరబడి నిఘా వర్గాలు చేసిన కృషి ఉంది. ఈ నిఘా నిన్నో మొన్నో ప్రారంభం కాలేదు. సంవత్సరాల నుంచి ఎంతో ఓపికగా కాచుకుని ఎట్టకేలకు 86 ఏండ్ల ఖమేనీపై దాడి చేసి చంపేశారు. ఖమేనీ హత్యకు సంబంధించి ఇప్పటికే పలు సిద్ధాంతాలు ప్రచారంతో ఉన్నాయి.అందులో డెంటల్ చిప్ విధానం ఒకటి. ఇందులో దంత ట్రాకింగ్ పరికరాలు అమర్చడం నుంచి ఖమేనీ సన్నిహితులకు సంబంధించిన పుట్టు మచ్చలు సేకరించినట్టు సమాచారం. ట్రాఫిక్ కెమెరాలు, యాప్‌లు, చానళ్లు హ్యాకింగ్ చేయడం మరో విధానం. ముందుగా దంతాలను ఎలా ట్రాక్ చేసారో పరిశీలిస్తే.. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ తమ డాక్టర్లు, దంత వైద్యులను ఎప్పటి నుంచో ఇరాన్‌లో మోహరించింది. ముఖ్యంగా మిలిటరీ వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో వీరు తమ క్లినిక్‌లను తెరిచే వారు. వారు తమ దగ్గరకు వచ్చే ఇరాన్ మిలిటరీ అధికారులకు దంత చికిత్స సమయంలో ఇంప్లాంట్‌లలో రహస్యంగా చిప్‌లు కూడా పెట్టి అమర్చేవారు. అలాగే పలు చోట్ల వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దంతాల్లో రంధ్రాలు, ఖాళీల పూడ్చివేత పేరుతో ట్రాకింగ్ పరికరాలను అమర్చేవారు. అదే విధంగా గ్యాస్ట్రో డాక్టర్ల ద్వారా అధికారులు, ముఖ్య నేతల ఆపరేషన్ల సమయంలో కడుపులో ఇలాంటి పరికరాలే అమర్చే వారు. దీని కారణంగానే ఖమేనీ, అతని కుటుంబం ఆచూకీని వీరు కచ్చితంగా కనుగొన్నారు. అయితే ఈ వాదనను ఎవరూ అధికారికంగా నిర్ధారించ లేదు. అలాగే కోటి మందికి పైగా వినియోగించే ఇరాన్ ప్రార్థన సమయ బడేసాబ్ యాప్‌ను కూడా ఇజ్రాయెల్ నిఘా వర్గాలు హ్యాక్ చేశాయి. అలాగే పలు వెబ్‌సైట్లను, యాప్‌లను హ్యాక్ చేశాయి.ట్రాఫిక్ కెమెరాల హ్యాకింగ్ ఇరాన్‌లో ఏం జరుగుతున్నదో తెలుసుకునేందుకు ఎన్నో ఏండ్ల క్రితమే ట్రాఫిక్ కెమెరాలను అమెరికా, ఇజ్రాయెల్ నిఘా సంస్థలు హ్యాక్ చేశాయన్న ప్రచారం జరుగుతున్నది. దాని ప్రకారం.. ముఖ్యంగా రాజధాని టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఈ నిఘా వ్యవస్థల ఆధీనంలోకి వచ్చేశాయి. దీంతో ఖమేనీ ఏ క్షణంలో ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎంతసేపు ఉంటారు లాంటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వారు. ముఖ్యంగా ఖమేనీ కదలికలు ఎక్కువగా ఉండే పాశ్చర్ వీధిపై వీరు నిరంతరం నిఘా ఉంచేవారు. నిజ కాల సమయంలో ట్రాఫిక్ డాటాను ట్రాకింగ్ చేయడం వల్ల శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయానికి ఏ సమయంలో వస్తారు, ఆయనతో పాటు ఎవరు ఉంటారు అన్న విషయాన్ని మొస్సాద్, సీఐఏ వర్గాలు ముందే పసిగట్టేశాయని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. ఖమేనీ బాడీగార్డులు తమ వ్యక్తిగత వాహనాలు ఎక్కడ పార్క్ చేసున్నారు? వారు ఎక్కడ భోజనం చేస్తున్నారు లాంటి వివరాలు కూడా నిఘా సిబ్బంది లైవ్‌లో తెలుసుకునే వారని తెలిపింది. పాశ్చర్ వీధి సమీపంలో దాదాపు డజన్ మొబైల్ ఫోన్ టవర్లలోని ఒకే ఒక టవర్ భాగాన్ని ఇజ్రాయెల్ ధ్వంసం చేయగలిగిందని, కాల్ చేసినప్పుడు ఫోన్లు బిజీగా అనిపించేలా చేసి ఖమేనీ రక్షణ విభాగాలు హెచ్చరికలు అందుకోకుండా చేసిందని ఒక నివేదిక వెల్లడించింది.



# ఈ రాత్రి నుంచి ప్రజా సందర్శనకు ఖమేనీ భౌతికకాయం.

ఇజ్రాయెల్, : అమెరికా దాడుల్లో హత్యకు గురైన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ) మృతదేహాన్ని (బుధవారం) రాత్రి నుంచి ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో ప్రజా సందర్శనకు ఉంచనున్నారు. అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభానికి సంకేతంగా ఖమేనీ భౌతికకాయాన్ని బయటికి తీస్తున్నారు.ప్రజల సందర్శనార్థం ఖమేనీ భౌతికకాయాన్ని మూడు రోజులపాటు ప్రదర్శనకు పెట్టనున్నట్లు ఇరాన్ అధికార టీవీ తెలిపింది. ఖమేనీ తరచుగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడమేగాక, ప్రార్థనలు నిర్వహించిన సెంట్రల్ టెహ్రాన్‌లోని ఒక పెద్ద ప్రాంగణంలో ఆయన భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు వెల్లడించింది. మూడు రోజుల ప్రజా సందర్శన అనంతరం ఇరాన్ ఖమేనీ అంత్యక్రియలు నిర్వహించనుంది. మరోపక్క ఇజ్రాయెల్‌పైన, పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ఇరాన్ ప్రతీకార దాడులను తీవ్రతరం చేసింది.

నెతన్యాహు, ట్రంప్ పోస్టర్లకు.. నిప్పంటించిన మెహబూబా ముఫ్తీ




# నెతన్యాహు, ట్రంప్ పోస్టర్లకు.. నిప్పంటించిన మెహబూబా ముఫ్తీ

శ్రీనగర్: అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతం కావడంపై జమ్ముకశ్మీర్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. బుధవారం శ్రీనగర్‌లో జరిగిన నిరసనలో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) అధినేత్రి మెహబూబా ముఫ్తీ పాల్గొన్నారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోస్టర్లకు నిప్పంటించి తగలబెట్టారు. 2019లో మరణించిన అమెరికన్ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫొటో కూడా ఆ పోస్టర్‌లో ఉన్నది.కాగా, అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా, ఖమేనీకి మద్దతుగా మెహబూబా ముఫ్తీ నినాదాలు చేశారు. ఆ తర్వాత ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇరాన్‌కు అనుకూలంగా పోస్ట్ చేశారు. 'మీకు న్యాయం జరిగే వరకు శాంతియుతంగా నిలబడే వారితో శాంతియుతంగా, మిమ్మల్ని వ్యతిరేకించే వారి పట్ల వ్యతిరేకంగా నేను ఉంటా' అని అందులో పేర్కొన్నారు.మరోవైపు భారత్, జమ్ముకశ్మీర్ ప్రభుత్వాలు ఖమేనీ హత్యపై మౌనంగా ఉన్నాయని మెహబూబా ముఫ్తీ విమర్శించారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, దారుణాలపై మాట్లాడే వారిని నేరస్తులుగా పరిగణించి కేసులు నమోదు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.




# పాక్‌ను సామంత దేశంగా మార్చడానికి అఫ్గాన్, ఇరాన్, భారత్‌లు కుట్ర చేస్తున్నాయి': ఖవాజా ఆసిఫ్

పాకిస్థాన్ : పశ్చిమాసియాలో రగులుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ జ్వాలలు ఇప్పుడు పొరుగునే ఉన్న పాకిస్థాన్‌ను కూడా వణికిస్తున్నాయి. ముఖ్యంగా పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ దీనిపై చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇరాన్‌పై జరుగుతున్న దాడుల వెనుక ఇజ్రాయెల్ భారీ వ్యూహం ఉందని, ఆ వ్యూహం అంతిమంగా పాకిస్థాన్ ఉనికినే దెబ్బతీసేలా ఉందని ఆయన ఆరోపించారు. దీన్ని అదునుగా చేసుకుని అఫ్గాన్, ఇరాన్, భారత దేశాలు తమ దేశాన్ని సామంత దేశంగా మార్చడానికి కుట్ర చేస్తున్నాయంటూ చెప్పుకొచ్చారు. పాకిస్థానే లక్ష్యంగా జియోనిస్ట్ కుట్ర..!ఖవాజా ఆసిఫ్ తన సోషల్ మీడియా వేదికగా ఇజ్రాయెల్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ అణు ఒప్పందంపై చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. అమెరికా, ఇజ్రాయెల్ కావాలనే టెహ్రాన్‌పై యుద్ధాన్ని రుద్దాయని ఆయన పేర్కొన్నారు. "ఈ యుద్ధం కేవలం ఇరాన్ కోసమే కాదు. ఇజ్రాయెల్ తన ప్రభావాన్ని పాకిస్థాన్ సరిహద్దుల వరకు విస్తరించుకోవడానికి ఆడుతున్న నాటకం" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 1948లో ఇజ్రాయెల్ ఏర్పడినప్పటి నుంచి ఇస్లామిక్ ప్రపంచంలో జరుగుతున్న ప్రతి విధ్వంసం వెనుక జియోనిజం (యూదు భావజాలం) హస్తం ఉందని ఆయన ఆరోపించారు.భారత్, అఫ్గాన్‌ల ఉమ్మడి ఎజెండా?ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ గెలిస్తే.. అది పాకిస్థాన్‌కు పెను ప్రమాదమని ఆసిఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ అండతో భారత్, అఫ్గాని స్థాన్‌లు ఏకమై పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి చుట్టుముట్టే అవకాశం ఉందని ఆయన జోస్యం చెప్పారు. "భారత్, అఫ్గాన్, ఇరాన్‌ల ఉమ్మడి ఎజెండా ఇప్పుడు పాకిస్థాన్‌పై శత్రుత్వమే. మమ్మల్ని శత్రువులతో చుట్టేసి, పాకిస్థాన్‌ను ఒక సామంత దేశంగా మార్చాలని చూస్తున్నారు" అని ఆయన మండిపడ్డా రుల.25 కోట్ల మందికి పిలుపు..పాకిస్థాన్ ఒక అణుశక్తి గల దేశమని, తమ సైన్యం ధైర్యసాహసాలను ప్రపంచం మొత్తం గుర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. రాజకీయ, మతపరమైన విభేదాలను పక్కనపెట్టి.. తమ నిత్య శత్రువులు పన్నుతున్న ఈ కుట్రను పాకిస్థాన్‌లోని 25 కోట్ల మంది ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దశాబ్దాలుగా జియోనిస్టులే శాసిస్తున్నారని.. ఇప్పుడు వారి చూపు పాక్ సరిహద్దులపై పడిందని ఆయన హెచ్చరించారు.



# కేంద్ర మాజీ మంత్రి కేపీ ఉన్నికృష్ణన్ కన్నుమూత!

న్యూ ఢిల్లీ :భారత రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కేపీ ఉన్నికృష్ణన్ (89) మంగళవారం కన్ను మూశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, కేరళలోని కోజికోడ్‌లో ఉన్న తన నివాసంలో తుది శ్వాస విడిచారు. 1980వ దశకంలో జాతీ య రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ఉన్నికృష్ణన్ మరణవార్త తెలియగానే రాజకీయ వర్గాల్లో విషాద ఛాయలు అలముకు న్నాయి.ఆరు సార్లు ఎంపీగా రికార్డు.. వీపీ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగాకేపీ ఉన్నికృష్ణన్ రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. కేరళలోని వడకర నియోజకవర్గం నుండి ఆయన వరుసగా ఆరు సార్లు లోక్‌సభకు ఎన్నికై రికార్డు సృష్టించారు. 19 71 నుండి 1996 వరకు ఆయన పార్లమెంటులో తన గళాన్ని బలంగా వినిపించారు.కేంద్ర మంత్రిగా: 1989-90 కాలంలో మాజీ ప్రధాని వీపీ సింగ్ మంత్రివర్గంలో ఆయన ఉపరితల రవాణా మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.ర్టీల ప్రస్థానం: తొలినాళ్లలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ, తర్వాత కాలంలో కాంగ్రెస్ (ఎస్) మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ () లో కీలక నేతగా ఎది గారు.పార్లమెంటేరియన్‌గా ప్రత్యేక గుర్తింపుఉన్నికృష్ణన్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, అద్భుతమైన వక్తగా మరి యు పార్లమెంటరీ నిబంధనలపై పట్టున్న మేధావిగా గుర్తింపు పొ ందారు. సంక్లిష్టమైన అంశాలపై ఆయన చేసే ప్రసంగాలు అందరినీ ఆకట్టుకునేవి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం తపించేవారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రవాణా మరియు టెలికాం రంగాల్లో పలు సంస్కరణలకు ఆయన నాంది పలికారు.రాజకీయ నేతల సంతాపంఉన్నికృష్ణన్ మరణం పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఇతర జాతీయ స్థాయి నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఒక శకం ముగిసిందని, ఆయన మరణం రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగ్రామంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా..?

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చిల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో,



నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

---

# మోడీ పర్యటనలకు దాడులకు లింకేంటి...

### యుంద్దం అన్నది మా ప్రణాళికలో భాగం

### విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్

**న్యూఢిల్లీ,మార్చి4:** ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ,



సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా వద్దా అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు.మోడీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.

# ఇరాన్ నేతగా ఖమేనీ కుమారుడు ముజ్తబా

### అధికార మార్పిడి జరిగిందని ప్రచారం

### అధికారికంగా వెల్లడించడమే తరువాయి

**టెహ్రాన్,మార్చి4:** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్‌లోని మషాద్‌లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లవీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్‌లో స్థిరపడింది. కోమ్‌లోని సెమినరీస్‌లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా ÷-లకెరికల్ ర్యాంక్‌కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు.1980ల్లో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్) ఉంటుంది. ఇందులో



సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్‌జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్‌లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఆయనకు పెట్టుబడులు ఉన్నాయట. స్విస్ బ్యాంకు ఖాతాల్లో పెద్దఎత్తున డిపాజిట్లతో పాటు.. బ్రిటన్‌లో 138 మిలియన్ డాలర్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీ ఆయన పేరు మీద ఉన్నట్లు సమాచారం. ఇరాన్ సంప్రదాయ వాద రాజకీయ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రాను ముజ్తబా 2004లో వివాహం చేసుకున్నారు.

# ఇరాన్ రహస్య భూగర్భ అణు ప్రాజెక్ట్ ధ్వంసం

### • దాడిలో ధ్వంసం చేసినట్లు

### ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటన

**టెహ్రాన్,మార్చి4:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్టును తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన





అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించినట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందుగుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్‌లను తాకాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీఎఫ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.



# కీలక పోరుకు టీమిండియా సిద్ధం

● నేడు వాంఖడే మైదానం వేదికగా సెమీఫైనల్-2 ● ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్
● అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైనల్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది.పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది.

## బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి
# టాప్ ర్యాంక్

టీ20 వరల్డ్ కప్ మధ్యలోనే పొట్టి ఫార్మాట్లో ఆటగాళ్ల ర్యాంకింగ్‌లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. వరల్డ్ కప్‌లో దారుణంగా విఫలమైన అభిషేక్ శర్మ.. టీ20 నెంబర్ వన్ ర్యాంక్‌ను మాత్రం నిలబెట్టుకున్నాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ వరల్డ్ కప్‌లో రెండు సెంచరీలు సాధించిన పాక్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను సాధించాడు. ఏకంగా 848 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానానికి చేరుకున్నాడు. అభిషేక్ శర్మ ఖాతాలో 874 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఒకస్థానం దిగజారి మూడోస్థానంలో ఉన్నాడు. 783 రేటింగ్ పాయింట్లతో ఇషాన్ కిషన్ నాల్గో స్థానంలో, 749 రేటింగ్ పాయింట్లతో ఆరవ స్థానంలో తిలక్ వర్మ ఆరోస్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరాడు. ఈ ప్రపంచ కప్‌లో 292 పరుగులు చేసిన తర్వాత జింబాబ్వే బ్యాట్స్‌మెన్ బ్రియాన్ బెన్నెట్ ఆరు స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ర్యాన్ రికెల్టన్ 13వ స్థానానికి, ఐడెన్ మార్క్రామ్ 16వ స్థానానికి చేరుకున్నారు. సూపర్-8లో విండీస్‌పై అద్భుతంగా ఆడిన సంజు శాంసన్.. 25 స్థానాలు ఎగబాకి 40వ స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా కూడా బ్యాట్స్‌మెన్ జాబితాలో కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ 43వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగంలో టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ ప్రపంచకప్‌లో వరుణ్ చక్రవర్తి 12 వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్ రెండోస్థానంలో ఉండగా.. పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ 3వ స్థానానికి ఎగబాకాడు.ఆదిల్ రషీద్, కార్బిన్ బాష్ ఒక్కోస్థానం కోల్పోయి 4వ, 5వ స్థానాల్లో ఉన్నారు. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకోగా.. అర్షదీప్ సింగ్ ఆరు స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ పేసర్ లియామ్ డాసన్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 14వ స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి ఆరు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్ జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 328 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానానికి చేరుకోగా.. సైమ్ అయూబ్ మూడోస్థానానికి పడిపోయాడు. జాసన్ హోల్డర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. వరల్డ్ కప్ ముగిసేలోపు ఈ ర్యాంక్‌ల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.



# వాంఖడేను సైలెంట్ చేస్తాం



## టీమిండియాకు సామ్ కరన్ హెచ్చరిక

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నేడు జరగబోయే భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్ పోరుకు ముందే వాతావరణం వేడెక్కింది. మైదానంలోకి అడుగుపెట్టక ముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లు మైండ్ గేమ్స్ మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానుల్లో సెగ పుట్టిస్తున్నాయి. వాంఖడే స్టేడియం అంటేనే క్రికెట్‌కు పెట్టింది పేరు, అక్కడ ప్రేక్షకుల అరుపులతో స్టేడియం దద్దరిల్లిపోతుంది. అటువంటి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మారుస్తామని సవాల్ విసరడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలో జరగబోయే ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాలనే కసితో ఉన్న టీమిండియాను ఆ మాటలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. సెమీ ఫైనల్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సామ్ కరన్ మాట్లాడుతూ గురువారం వాంఖడే స్టేడియం చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు నవ్వుతూ చెప్పారు. "ఒకవేళ స్టేడియంలోని ప్రేక్షకులు నిశ్శబ్దంగా ఉన్నారంటే, మైదానంలో ఇంగ్లాండ్ జట్టు చాలా బాగా రానిస్తుందని అర్థం" అని వివరించారు. ముంబయి క్రౌడ్ ఇచ్చే మద్దతు తమకు తెలుసని, కానీ వారిని సైలెంట్‌గా చేయడం ద్వారా భారత్‌పై ఒత్తిడి పెంచవచ్చని కరన్ అభిప్రాయపడ్డారు. అభిమానుల అరుపులను నియంత్రించగలిగితే తాము మ్యాచ్‌లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నట్లేనని ధీమా వ్యక్తం చేశారు. సామ్ కరన్ చేసిన ఈ వ్యాఖ్యలు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. అప్పట్లో అహ్మదాబాద్‌లోని లక్షా ముప్పై రెండు వేల మంది ప్రేక్షకులను నిశ్శబ్దంగా మార్చడం కంటే సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదని కమిన్స్ చెప్పారు. అన్నట్లుగానే ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి లక్షలాది మంది భారతీయుల హృదయాలను బద్దలు కొట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో సామ్ కరన్ కూడా స్టేడియంను సైలెంట్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం భారత అభిమానులకు ఆ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. భారత్‌లో ఆడేటప్పుడు ఉండే హై వోల్టేజ్ శబ్దాన్ని తాము బ్లాక్ చేయగలమని సామ్ కరన్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ ఆటగాళు ఐపీఎల్ వంటి టోర్నీల వల్ల ఇక్కడి వాతావరణానికి, ప్రేక్షకులకు బాగా అలవాటు పడ్డారని చెప్పారు. "చాలా మంది యువ క్రికెటర్లు భారత్‌తో సెమీస్ ఆడాలని కలలు కంటారు, మాకు ఆ అవకాశం రావడం గొప్ప విషయం" అని కరన్ అన్నారు. స్టేడియం లోపల ఎంత సౌండ్ ఉన్నా దానిని ఒక అద్భుతమైన అనుభవంగా తీసుకుంటామని, కానీ అంతిమంగా మా లక్ష్యం మాత్రం స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చి ఫైనల్‌కు వెళ్లడమేనని కరన్ స్పష్టం చేశారు.భారత్, ఇంగ్లాండ్ జట్లు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో తలపడటం ఇది వరుసగా మూడోసారి. 2022లో అడిలైడ్‌లో జరిగిన సెమీస్‌లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేయగా, 2024లో జార్జ్ టౌన్ వేదికగా జరిగిన పోరులో భారత్ 68 పరుగులతో ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో సామ్ కరన్ మాట్లాడుతూ 2022లో తాము ఆడిన ఆ 'పర్ఫెక్ట్ గేమ్'ను మళ్లీ రిపీట్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ రోజు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారని, జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్ అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ను ఓడించినట్లు గుర్తు చేసుకున్నారు.

# హిస్టరీ క్రియేట్ చేయనున్న జస్‌ప్రీత్ బుమ్రా..



టీ20 ప్రపంచకప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండో సెమీఫైనల్ పోరుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్ కేవలం భారత్ ఫైనల్ చేరుతుందా లేదా అన్నదానికే పరిమితం కాలేదు.. టీమిండియా గన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కెరీర్‌లో ఒక మైలురాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 500 వికెట్ల క్లబ్‌లో చేరడానికి సరిగ్గా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు భారత క్రికెట్ చరిత్రలో కేవలం ఏడుగురు బౌలర్లు మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించారు. ఇప్పుడు ఆ దిగ్గజాల సరసన బుమ్రా పేరు కూడా చేరబోతోంది. ప్రస్తుతం బుమ్రా గణాంకాలు చూస్తే.. మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) కలిపి మొత్తం 499 వికెట్లు పడగొట్టాడు. ఇందులో టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 116 వికెట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్‌తో జరిగే ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా, అంతర్జాతీయ స్థాయిలో 500 వికెట్ల మార్కును అందుకున్న ఎనిమిదో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, అది కూడా గాయాల బెడదను తట్టుకుంటూ ఇన్ని వికెట్లు తీయడం బుమ్రాలోని అసాధారణ ప్రతిభకు నిదర్శనం. భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన జాబితాను పరిశీలిస్తే.. అనిల్ కుంబ్లే (956), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (717), కపిల్ దేవ్ (687), రవీంద్ర జడేజా (634), జహీర్ ఖాన్ (610), జవగల్ శ్రీనాథ్ (551) వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు బుమ్రా కూడా ఈ ఎలైట్ లిస్టులోకి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాంఖెడే వంటి బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకం కానుంది. జోస్ బట్లర్ లేదా సాల్ట్ వంటి కీలక వికెట్లను బుమ్రా తన 500వ వికెట్‌గా మార్చుకుంటాడేమో చూడాలి. ఈ వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా ప్రదర్శన అద్భుతంగా సాగుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క ఓటమి మినహా, భారత్ అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది.

# పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా సర్ఫరాజ్ అహ్మద్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పేలవ ప్రదర్శన కనబర్చిన పాకిస్థాన్ జట్టులో భారీ ప్రక్షాళన చేపట్టినట్లు తెలుస్తోంది. జట్టుకు భారంగా మారిన సీనియర్ ఆటగాళ్లతో పాటు సపోర్ట్ స్టాఫ్‌ను మార్చే యోచనలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా ఆ జట్టు మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.గత ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న ఈ పదవిని సర్ఫరాజ్ అహ్మద్‌తో భర్తీ చేయాలని పీసీబీ భావిస్తున్నట్లు ఆ దేశ ఛానెల్ జియో న్యూస్ పేర్కొంది. ఈ ఏడాది మే నెలలో బంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ సమయంలో పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఇటీవల ముగిసిన అండర్ 19 ప్రపంచకప్, అండర్ ఆసియా కప్ టోర్నీల్లో పాకిస్థాన్ జట్లకు సర్ఫరాజ్ అహ్మద్ హెడ్ కోచ్‌గా వ్యవహరించాడు.అతని మార్గదర్శకంలో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఆసియా కప్ గెలుచుకుంది. ఫైనల్లో భారత అండర్ 19 జట్టును ఓడించింది. అండర్ 19 ప్రపంచకప్‌లో మాత్రం భారత్ చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టుపై సర్ఫరాజ్ అహ్మద్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఆసియా కప్ గెలిచిన సందర్భంగా అతన్ని హెడ్ కోచ్‌గా నియమించాలనే డిమాండ్ వ్యక్తమైంది. పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీని ఆ దేశ అభిమానుల ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ పదవి గత ఐదు నెలలుగా ఖాళీ ఉంది. ఇటీవల సౌతాఫ్రికాతో సొంతగడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌ను పాకిస్థాన్ 1-1తో సమం చేసుకుంది. ఈ సిరీస్ సమయంలో అజార్ మహమ్మద్ తాత్కాలిక కోచ్‌గా పని చేశాడు. ప్రస్తుతం సర్ఫరాజ్ అహ్మద్ పాకిస్థాన్ లయన్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. యూఏఈలో ఇంగ్లండ్ లయన్స్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనున్న పాకిస్థాన్ షాహీన్స్ జట్టుతో ఉన్నాడు.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం పాకిస్థాన్ ఐదో స్థానంలో కొనసాగుతోంది.

# బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులతో శ్రీలీల!



తెలుగు హీరోయిన్ శ్రీలీల తెలివైన నిర్ణయాలతో ముందుకెళ్తోంది. టాలీవుడ్ సినిమాల్లో ఐటం పాటల్లో కొనసాగితే కెరీర్ ఎలా ఉంటుంది? అన్నది అమ్మడు ముందే గుర్తించి అలెర్ట్ అయింది. దీంతో హీరోయిన్ గా వచ్చిన అవకా శాలు సైతం వదులుకోవడానికి ఎంత మాత్రం వెనకడుగు వేయలేదు. హీరోయిన్ ఛాన్స్ ఎరతో? ఐటం పాటలోనూ లాక్ చేసే ప్రయత్నాలు కొందరు చేసే సరికి వారి అతి తెలివిని పసిగట్టి మొత్తం ప్రాజెక్ట్ నే వదులుకుంది. ఈ విష యంలో అమ్మడు ఎంతో తెలివిగా ఎస్కేప్ అయింది. అప్పటి నుంచి తెలుగు అవకాశాల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉంటుంది కొత్త అవకాశాలతో ఎవరు వచ్చినా? ఆచి తూచి మాట్లాడుతుంది. నిర్ణయాలు తీసుకునే ముందు మామ్ సలహా కూడా తీసుకుని ముందుకెళ్తుంది. ప్రస్తుతం శ్రీలీల తెలుగు సినిమాల కంటే హిందీ, తమిళ సినిమాలపై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ లో సంచలన మ్యూజికల్ లవ్ స్టోరీ ఆషీకీ 3 లో నటిస్తోంది. ఇందులో అమ్మడు కార్తీక్ ఆర్యన్ కు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాలో ఇంటిమేట్ సన్నివేశాలున్నా? అమ్మడు ఎంత మాత్రం రాజీ పడలేదు. స్క్రిప్ట్ డిమాండ్ చేస్తే తాను పూర్తిగా దర్శకుల హీరోయిన్ అని ప్రూవ్ చేయబోతుంది. ఈ సినిమా విజయం సాధిస్తే గనుక శ్రీలీల బాలీవుడ్ కెరీర్ మారిపోతుంది. ఒక్క విజయంతోనే అమ్మడు తారా స్థాయికి చేరిపోతుంది. శ్రద్ధాకపూర్ బాలీవుడ్ ఈ సినిమా సీక్వెల్ తోనే సంచలన నటిగా మారింది. మరి శ్రీలీల అంతటి అదృష్టవంతురాలు అవుతుందా? లేదా? అన్నది చూడాలి. మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే కార్తీక్ఆర్యన్- శ్రీలీల మంచి డాన్సర్లు. మ్యూజికల్ లవ్ స్టోరీ కావడంతో వాళ్లలో డాన్సింగ్ స్కిల్స్ ను కూడా దర్శకుడు అనురాగ్ బసు సద్వినియోగం చేసుకోగల్గితే సినిమాకు అదనంగా కలిసొస్తుంది. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే ఇదే కాంబినేషన్ తో మరో డైరెక్టర్ ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలొస్తున్నాయి. ఈ సినిమాకు -ఫీటమ్ పురా- అనే టైటిల్ కూడా పెట్టినట్లు ప్రచారంలో ఉంది. ఇదొక భారీ యాక్షన్ థ్రిల్లర్ అని వినిపిస్తోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే శ్రీలీల నెట్టింట సంచలనం అవుతుంది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో సినిమా లో ఛాన్స్ అంటే? ఆ వైబ్ వేరే లెవల్లో ఉంటుంది. తాజాతా కోలీవుడ్ స్టార్ ధనుష్ 55వ చిత్రంలోనూ శ్రీలీల హీరోయిన్ గా ఎంపికైంది. కెరీర్ ఆరంభంలోనే ధనుష్ తో నటించే ఛాన్స్ రావడం అంటే? ఎంతో లక్కీ గాళ్ అనే చెప్పాలి. దనుష్ కోసం ఎంతో మంది భామలు క్యూలో ఉంటే వాళ్లందర్నీ పక్కకు నెట్టి మరీ తెలుగు నటి ఛాన్స్ అందుకుంది. త్వరలో -ఉస్తాద్ భగత్ సింగ్- తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడీగా నటించింది. ఈ సినిమా హిట్ అయితే గనుక శ్రీలీల పేరు టాలీవుడ్ లో మరోసారి మారుమ్రోగిపోతుంది.

# గొప్ప మనసు చాటుకున్న అల్లు అర్జున్..

## పావలా శ్యామలకు ప్రతి నెలా ఆర్థిక సాయం



సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల ఎదుర్కొంటున్న కష్టాలపై అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ స్పందించారు. తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆమెకు శాశ్వత భరోసా కల్పిస్తూ తన ఉదారతను చాటుకున్నారు. పావలా శ్యామల, ఆమె కుమార్తె వైద్య ఖర్చులు, నిత్యవసరాల కోసం ప్రతి నెలా రూ. 10,000 అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వందలాది చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల, గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. సరైన ఆదరణ లేక, ఆర్థికంగా చితికిపోయి తన కుమార్తెతో కలిసి సికింద్రాబాద్ కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్నారు. తల్లీకూతుళ్లిద్దరి ఆరోగ్యం క్షీణించి, కనీసం మందులు కొనుక్కోలేని దీనస్థితిలో ఉన్నారని తెలుసుకున్న అల్లు అర్జున్ వెంటనే చలించిపోయారు. వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.


గతంలో చిరంజీవి వంటి పలువురు సినీ ప్రముఖులు ఆమెకు ఆర్థికంగా అండగా నిలిచారు. అయితే, అల్లు అర్జున్ ఒక అడుగు ముందుకేసి, తాత్కాలిక సాయం కాకుండా ప్రతి నెలా క్రమం తప్పకుండా డబ్బు అందేలా బాధ్యత తీసుకోవడం విశేషం. కష్టాల్లో ఉన్న తోటి కళాకారులను ఆదుకోవడంలో బన్నీ చూపిస్తున్న ఈ చొరవ పట్ల సినీ పరిశ్రమ వర్గాలు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కమల్, రజనీల మూవీపై సర్వత్రా ఆసక్తి

## వచ్చే యేడు షూటింగ్ మొదలవుతుందని టాక్



46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్ధతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.



# పెద్ది రైరై రారా పాటకు భారీగా లైక్స్

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి.అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.

# మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమి అవార్డు




మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమి ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.

# యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా



యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

మనసు చెప్పినట్లు
మనం వినడం కాదు,
మనం చెప్పినట్లు మనసు
వినేలా చేసుకోవాలి
- గౌతమ బుద్ధుడు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
గురువారం ,మార్చి 05, 2026 పేజీలు : 08



# కాల్వలను మింగేస్తుండ్రు


జిల్లాలోని హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న అనేక చెరువులు, కుంటలను అక్రమార్కులు మింగేస్తున్నారు. చెరువుల్లోకి నీరొచ్చే కాల్వలు.. చెరువు నుంచి అలుగు పారే కాల్వలనూ ఎక్కడికక్కడ కబ్జా చేసి.. వాటిని ప్లాట్లుగా చేసి కోట్లు గడిస్తున్నారు. కబ్జాలను అరికట్టాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలున్నాయి.

వివరాలు 2లో


భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







## రాష్ట్రంలో ఈ ఏడాది వేసవి నిప్పుల కొలిమే! - ఉత్తర తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు : ఐఎండీ




**హైదరాబాద్ :** ఐఎండీ అధికారి : మార్చి నుంచి మే వరకు ఎండ తీవ్రత క్రమేపీ పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల ఉక్కపోత వాతావరణం, పలుచోట్ల నల్లటి మబ్బులు, ఉరుములు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఈ ఏడాది ఎండ తీవ్రత పలు జిలాల్లో అధికంగా ఉండే అవకాశం ఉంది.ప్రశ్న : ఎండ తీవ్రత ఎక్కువగా ఏ జిల్లాల్లో ఉండే అవకాశం ఉంది?ఐఎండీ అధికారి : గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఉష్ణోగ్రత కాస్త భిన్నంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఉక్కపోత వాతావరణం ఉంటుంది. ఇప్పటికే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత కొనసాగుతుంది. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో 33 నుంచి 34 డిగ్రీల వరకు ఎండ తీవ్రత కొనసాగుతోంది. క్రమేపీ ఎండ తీవ్రత పెరిగే అవకాశం కనిపిస్తోంది. గతంతో పోలిస్తే 2 నుంచి మూడు డిగ్రీలు మేర అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది.ప్రశ్న : ఏప్రిల్?, మే మాసాల్లో ఉష్ణోగ్రతలు ఏ మేరకు నమోదయ్యే అవకాశం ఉంది?ఐఎండీ అధికారి : తెలంగాణ రాష్ట్రంతో పాటు తూర్పు, మధ్య భారతదేశంలో సాధారణం కంటే ఈసారి వడగాల్పుల తీవ్రత అవకాశం కనిపిస్తోంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగా మధ్య భారత్?లోనూ, తూర్పుభారత్?లో ఉంటాయి. సాధారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే వర్ష పాతం, చలితీవ్రత, ఎండ తీవ్రత అధికంగాను ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈసారి విభిన్నంగా ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు మధ్యస్థ దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అధికంగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది. భద్రాచలం, మహబూబ్?నగర్ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.ప్రశ్న : పిడుగుపాట్లు ఏ సమయంలో పడతాయి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఐఎండీ అధికారి : ఉదయం 11.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగడం వల్ల భూవాతావరణం వెడెక్కుతుంది. స్థానిక వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు గాలిలో అధికమొత్తంలో తేమ చేకూరడం వల్ల అక్కడక్కడా మబ్బులు కాస్త నల్లటి క్యుములోనింబస్ మేఘాలుగా ఏర్పడటం వల్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులో కూడిన వాతావరణం మార్చి నుంచి మే నెలల్లో ఎక్కువగా ఉంటుంది. కొన్నిసార్లు వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉంటుంది. వాతావరణ హెచ్చరికలను రైతులకు ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులు ఎరువులు, మందులు ఉదయం 9 నుంచి 10 సమయంలోనే చల్లాలి.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి :ఎండ తీవ్రత అధికంగా ఉంటే బయటకు వెళ్లవద్దుతెల్లని వస్త్రాలు ధరించాలి

వేసవిలో నీరు, ఇతర ద్రవపదార్థాలు తీసుకోవాలి

మత్తుపానీయాలు, శీతల పానియాల జోలికి పోవద్దు

ఎండలో అధిక సమయం ఉండవద్దు

బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ, గొడుగు, రుమాలు ధరించండి

మీ వెంట నీళ్లసీసా తీసుకువెళ్లడం మర్చిపోవద్దు

వడదెబ్బకు గురైతే వెంటనే వైద్యుని సంప్రదించాలి

రోజూ తగు మొత్తంలో నీరు తీసుకోండి

# కాల్వలను మింగేస్తుండ్రు



**రంగారెడ్డి, మార్చి 4 :** జిల్లాలోని హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న అనేక చెరువులు, కుంటలను అక్రమార్కులు మింగేస్తున్నారు. చెరువుల్లోకి నీరొచ్చే కాల్వలు.. చెరువు నుంచి అలుగు పారే కాల్వలనూ ఎక్కడికక్కడ కబ్జా చేసి.. వాటిని ప్లాట్లుగా చేసి కోట్లు గడిస్తున్నారు. కబ్జాలను అరికట్టాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. రియల్ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై చెరువులు, కుం టలు అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. గండిపేట, సరూర్నగర్, హయత్నగర్, బాలాపూర్, అబ్దుల్లాపూర్మెట్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్రనగర్, మొయినాబాద్, యాచారం, మంచాల వంటి మండలాల్లో రియల్ఎస్టేట్ వ్యాపారులు అధికార పార్టీ నాయకుల అండదండలతో యథేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారు. దీంతో తాతల కాలం నుంచి ఉన్న గొలుసుకట్టు చెరువుల కాల్వలు కబ్జాలకు గురవుతున్నాయి. ఇప్పటికే జిల్లా పరిధిలోని అనేక చెరువులు, కుంటలకు సంబంధించి బఫర్జోన్, ఎఫ్టీఎల్లు సైతం కబ్జాచేసి భవనాలను నిర్మిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుల నుంచి వచ్చిన వరదనీరు బయటికి వెళ్లలేక ఇండ్లలోకి చేరి పలు కాలనీలు నీటిలో మునిగిపోయినా అధికారులు మాత్రం స్పందించి చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. కాగా, జిల్లాలో గత నిజాం కాలంలో నిర్మించిన అనేక ప్రసిద్ధి చెంది న కాల్వలున్నాయి. ఇవి కిలోమీటర్ల పొడవు విస్తరించి ఉన్నాయి. ఇటీవల ఈ కాల్వలను సైతం కబ్జా చేస్తున్నారు.

ఫిరంగి నాలా..జిల్లాలో ప్రధానమైన కాల్వల్లో ఫిరంగినాలా ఒకటి. ఈ కాల్వ షాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం మండలాల మీదుగా ఇబ్రహీంపట్నం పెద్దచెరువు వరకు 18 కిలోమీటర్లు విస్తరించి ఉన్నది. గత కొన్నేండ్ల వరకు వర్షాకాలానికి ముందు అధికారులు మరమ్మతులు చేసేవారు. ఇటీవల ఈ కాల్వ అనేక ప్రాంతాల్లో కబ్జాలకు గురైంది. రియల్ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్లలో దానిని కలుపుకొన్నారు. ముఖ్యంగా ఈ కాల్వపైనే నిర్మాణాలు ఏర్పాటు కావడంతో వర్షపు నీరు చెరువుల్లోకి వెళ్లడంలేదు. ఫిరంగినాలా కాల్వ కబ్జా అవుతు న్నా అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

అక్రమంగా కల్వర్టు..మహేశ్వరం మండలంలోని రావిర్యా ల పెద్దచెరువు నుంచి అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని ఇందిరాసాగర్ వరకు పులిందర్వాగు కాల్వ ఉన్నది. దీనిని 60 మీటర్ల వెడల్పుతో గతంలో నిర్మించా రు. ఈ కాల్వ రావిర్యాల, ఆదిబట్ల, మంగల్పల్లి, పటేల్గూడ, పోచారం, శేరిగూడ, రాందాస్పల్లి, ఇబ్రహీంపట్నం గ్రామాల మీదుగా ఇందిరాసాగర్లో కలుస్తుంది. ఈ కాల్వను రియల్ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడికక్కడ ధ్వంసం చేసి.. కాల్వపై కల్వర్టులను అక్రమంగా నిర్మించి ప్లాట్లుగా వేసినా అధికారులు మాత్రం స్పందించడంలేదు.పెద్దచెరువు కాల్వను పూడ్చి ప్రహరీ నిర్మాణంఇబ్రహీంపట్నం పెద్దచెరువు నుంచి అలుగుపారే ప్రధాన కాల్వ కూడా ఎక్కడిక్కడ కబ్జా అవుతున్నది. ఈ కాల్వను ఇటీవలే శేరిగూడ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసినా ఓ వెంచర్ నిర్వాహకులు ఆ కాల్వను పూడ్చి ప్రహరీ నిర్మిస్తున్నారు. కాల్వకు అతి సమీపంలోనే గోడ నిర్మించడంతో చెరువు అలుగుపారే నీరు బయటికెళ్లకుండా నిలిచిపోయే అవకాశముంది. ఈ కాల్వపై రియల్ఎస్టేట్ వ్యాపారులు అనేకచోట్ల కల్వర్టులు నిర్మించి కనుమరుగు చేస్తున్నారు. అలాగే, హయత్నగర్, సరూర్నగర్, బాలాపూర్, ఇబ్రహీంపట్నం, గండిపేట, మొయినాబాద్, మహేశ్వరం తదితర మండలాల్లోనూ కాల్వలు కబ్జాలకు గురవుతున్నాయి. హయత్నగర్ మండలంలోని ఇంజాపూర్ సమీపంలో ఓ రియల్ఎస్టేట్ వ్యాపార సంస్థ ఏకంగా మాసాబ్చెరువు కాల్వను పూడ్చేసి వర్షపునీరు బయటికి వెళ్లకుండా చేయడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఆపిల్ ఎవెన్యూ కాలనీ పూర్తిగా నీట మునిగింది. అలాగే, నాదర్గుల్ సమీపంలోనూ ఓ రియల్ఎస్టేట్ సంస్థ యాజమాన్యం కాల్వను పూడ్చేసి అడ్డుకట్ట వేస్తున్నది.పెద్దవాగును ధ్వంసం చేసి ప్లాట్లుగా.. ఇబ్రహీంపట్నం చెరువుకు వచ్చే పెద్దవాగు సైతం పలుచోట్ల ఆక్రమణలకు గురవుతున్నది. ఈ వాగును రియల్ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. అలాగే, తుర్కయాంజాల్ సమీపంలోని మాసాబ్చెరువు అలుగు కాల్వ కూడా అనేక చోట్ల కబ్జాలకు గురైంది. మాసాబ్చెరువు నుంచి ఇంజాపూర్, తొర్రూరు, మజీద్పూర్, లష్కర్గూడ, ఇనాంగూడ తదితర గ్రామాల నుంచి అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాతులచెరువు వరకు విస్తరించి ఉన్నది. ఈ కాల్వనూ కబ్జాదారులు వదల్లేదు.

## మాదిగలను పార్లమెంట్కు వెళ్లకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్.. ధర్నాలకు ఎమ్మార్పీఎస్ పిలుపు



**హైదరాబాద్ :** మాదిగలను పార్లమెంట్కు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటోందని ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడిగా మాదిగకి అవకాశమివ్వాలన్న డిమాండ్తో కాంగ్రెస్ కార్యాలయాల ముందు ధర్నాలకు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ రోజు 3 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయాల ముందు ధర్నాకు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు డీసీసీ అధ్యక్షులకు వినతి పత్రాలు ఇవ్వను న్నారు. రాజ్యసభ సభ్యుడిగా మాదిగకి అవకాశమివ్వాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన రాహుల్ గాంధీకి మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు.తెలంగాణలో మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్ ఇవ్వలేదని లేఖలో పేర్కొన్న మందకృష్ణ పార్లమెంట్లో తెలంగాణ నుండి మాదిగల ప్రాతినిధ్యమే లేదన్నారు. తెలంగాణ నుండి మాదిగలు పార్లమెంట్లో లేకుండా చేసే కుట్ర చేస్తున్నారని.. సీడబ్ల్యూసీ లో ఒక్క మాదిగ కూడా లేరని ఆరోపించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
హైదరాబాద్

# అనుమతులు లేని ప్రకటన బోర్డులతో బల్దియా ఖజానాకు గండి




హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో యాడ్ ఏజెన్సీల మాఫియా రెచ్చిపోతున్నది. నిబంధనలకు పాతర వేస్తూ అక్రమార్జనకు తెరలేపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా, అవేవీ పట్టించుకోకుండా అడ్డగోలుగా ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేసి జీహెచ్ఎంసీ ఖజానాకు గండికొడుతున్నారు. ముఖ్యంగా వట్టి నాగులపల్లి, ముప్పా రోడ్డు, గోపన్‌పల్లి తండా ప్రాంతాల్లో గడిచిన కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేని ప్రకటనల హోర్డింగ్‌లు పెద్ద సంఖ్యలో వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో, ఎట ువంటి పర్మిషన్లు లేకుండానే వందలాది లాలిపాప్‌లు, భారీ కాంటిలివర్లు (హోర్డి గ్‌లు) వెలుస్తున్నాయి. వట్టి నాగులపల్లి నుంచి ముప్పా రోడ్డు వరకు, గోపన్‌పల్లి ఫట ?లైఓవర్ సమీపంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 10 నుంచి 15 వరకు ఫౌండేష న్లు, నాలుగు చోట్ల ప్యానెల్ నిర్మాణాలు, సుమారు 400 నుంచి 500 వరకు కొత్త లాలిపాప్‌లు, 20 నుంచి 30 వరకు కాంటిలివర్లు అనధికారికంగా ఉండటం గమనార్హం. ఆర్అండ్‌బీ శాఖతో ఎంఓయూ ఉందంటూ పేర్కొంటూ జీహెచ్ఎంసీ పర్మిషన్ లేకుండానే రూ.వందల కోట్ల వ్యాపారం చేస్తుండడం, కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం విఫలం చెందడం పట్ల తీవ్ర విమర్శలు వెలుఎ అనధికారిక హోర్డింగ్‌లు వెలవడం చూస్తుంటే జీహెచ్ఎంసీ ప్రకటన విభాగంలో అధికారుల నిర్లక్ష్యం, అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థమవుతున్నది. విలీన మున్సిపాలిటీలలో ఎన్ని ప్రకటనల బోర్డులు అనధికారికంగా ఉన్నాయో? ఎన్ని అనుమతులున్నాయో, వాటికి ఎంత గడువుందో తెలియదు. అక్రమంగా ఏర్పాటైన ప్రకటనల బోర్డుల ద్వారా జీహెచ్ఎంసీ ఖజానాకు జరుగుతున్న నష్టానికి లెక్కలేదు, యూనిపోల్స్, లాలిపాప్స్, హోర్డింగు ఇలా అనేకవాటికి సంబంధించి రికార్డుల్లో ఉన్న లెక్కలకు, క్షేత్రస్థాయిలో ఉన్నవాటికి ఎక్కడా పొంతన ఉండడం లేదన్నది బహిరంగ రహస్యం .ఈ క్రమంలోనే ప్రకటన విభాగంలో భారీగా అవినీతి జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయికాగా వట్టి నాగులపల్లి , ముప్పారోడ్డులో జీహెచ్ఎంసీకి సంబంధం లేకుండా, ట్యాక్సులు చెల్లించకుండానే 90 శాతం రోడ్లపై కేవలం మూడు, నాలుగు ఏజెన్సీలకే మేలు చేసేలా అధికారులు చక్రం తిప్పుతున్నారని, దీనివల్ల రూఫ్-టాప్ హోర్డింగ్‌లనే నమ్ముకున్న వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నాయని బాధిత ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేని ప్రకటనలతో జీహెచ్ఎంసీ ఖజానాకు గండి పడటమే కాకుండా, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శేరిలింగంపల్లి సహా సిటీ శివార్లలోని అక్రమ హోర్డింగ్‌లను తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 'ఈ వెర్రితనం ఎటు దారి తీస్తోంది.. సమాజం ఏమైపోతోంది'.. సజ్జనార్ ఫైర్

హైదరాబాద్ :ప్రస్తుత సోషల్ మీడియా ప్రపంచంలో ప్రతీ ఒక్కరు ఫేమస్ కావాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ప్రాణాలకు తెగించి భయంకరమైన స్టంట్లు చేస్తుండగా.. మరికొందరు ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. సోషల్ మీడియాలో లైక్‌లు, షేర్లు, ఫాలోవర్ల కోసం కొంతమంది చేసే విన్యాసాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి వారిని గుర్తించి పోలీసులు కేసులు నమోదు చేసి.. అరెస్ట్ చేస్తున్నప్పటికీ.. మిగిలిన వారికి మాత్రం భయం ఉండటం లేదు. తాజాగా కొంతమంది యువకులు బైక్‌లపై చేసిన విన్యాసాలకు సంబంధించిన వీడియోలను ఎక్స్‌లో పోస్ట్ చేసిన హైదరాబాద్ సీపీ సజ్జనార్.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో వ్యూస్, లైక్స్ కోసం కొంత మంది యువత చేస్తున్న విన్యాసాలు శృతి మించుతున్నాయి. ఫేమస్ అవ్వాలన్న పిచ్చితో సామాన్య ప్రజల ప్రాణాలను సైతం ప్రమాదంలో పడేసేలా ప్రవర్తిస్తున్న వారి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా నెట్టింట వైరల్ అవుతున్న ఓ వీడియోపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.సోషల్ మీడియాలో ఓ వీడియో బాగా వైరల్ అవుతోంది. రెండు బైక్‌లపై ఇద్దరు యువకులు స్పీడ్‌గా వెళ్తుండగా.. వారి వెనుక కూర్చున్న మరో ఇద్దరు రోడ్డుపై ఉన్న డస్ట్, పొడి మట్టి, పౌడర్ లాంటి పదార్థాన్ని చల్లుతూ వెళ్లారు. దీంతో ఆ



ప్రాంతం మొత్తం దుమ్ము, ధూళితో నిండిపోయి.. వెనకాల వచ్చే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. వారు మౌనంగా ఉంటే ఇలాంటి ఘటనలు మరిన్ని జరుగుతాయని అంటున్నారు.అలాంటి వారి వాహనాలను స్వాధీనం చేసుకుని.. భారీగా ఫైన్లు వేసినపుడే వారికి బుద్ధి వస్తుందని ఒక నెటిజన్ పేర్కొన్నారు. ఇలా బాధ్యత లేకుండా నడిపేవారికి బైక్‌లు ఎవరు ఇస్తారని మరొకరు ప్రశ్నించారు. ఇప్పటికే దేశం మొత్తం వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటే.. ఇలాంటి వారు కావాలనే రోడ్ల మీద ఇలా వీరంగం సృష్టించడమేంటి అని మండిపడుతున్నారు.

# డిప్యూటీ ఈఓ, ఐఓఎస్‌ల బదిలీలపై రాజుకుంటున్న అగ్గి



హైదరాబాద్ :పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు, కలెక్టర్ మధ్య పంచాయితీ అగ్గిరాజుకుంటున్నది. నగర విద్యాశాఖలో భారీ ప్రక్షాళన దిశగా ఇటీవల కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టిన 96 మంది బదిలీల అంశం వివాదస్పదమవుతున్నది. తమను అన్యాయంగా బదిలీ చేశారంటూ డిప్యూటీ ఈఓ (డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు), డిప్యూటీ ఐఓఎస్(డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్)లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు చేసిన తప్పులకు అందరినీ బలి చేయడం ఏంటని కలెక్టర్ చర్యలను ఖండిస్తున్నారు. కొందరికి రాజకీయ ప్రోద్భలంతో డిమాండ్ ఉన్న ప్లేస్‌లో పోస్టింగ్ ఇచ్చారని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. మరోవైపు బదిలీలను నిరసిస్తూ ఉపాధ్యాయులు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు. డీఈఓను కలిసినా ఫలితం లేకపోవడంతో నేరుగా కలెక్టర్‌ను కలిసి బదిలీలను రద్దుచేయాలని వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. అయితే కలెక్టర్ నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి.తప్పుచేసిన వారిని బదిలీ చేశారంటే సబబే కానీ ఏ తప్పూ చేయని తమనెందుకు బదిలీ చేశారంటూ కొంతమంది డిప్యూటీ ఈఓ, ఐఓఎస్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరిపైన ఆరోపణలు వచ్చాయో వారికి ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలకు బదిలీ చేయడం వెనుక ఉన్న మర్మం కలెక్టర్‌కే తెలియాలని నిలదీస్తున్నారు. మరోవైపు ఏడాది లోపున ఉన్న అధికారులను కూడా బదిలీ చేయడం, అది కూడా ప్రాధాన్యత లేని ప్రాంతానికి బదిలీ చేయడం వెనుక రాజకీయ ప్రోద్భలం ఉందని వాపోతున్నారు.కొందరు కోరుకున్న ప్రాంతానికి పోస్టింగ్‌లు దక్కించుకున్నారని ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లు అధికంగా ఉన్న మండలాలు, కార్యాలయాలలోని కీలక సెక్షన్‌లలో పోస్టింగ్‌లకు భారీగానే డిమాండ్ పలికినట్టు సమాచారం. బండ్లగూడ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఒకరు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ ఘటనలో పై స్థాయి అధికారుల ప్రమేయం కూడా ఉందనే అనుమానంతో విచారణ జరుగుతున్నది. ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు, పునరుద్ధరణ, అగ్నిమాపక భద్రత, భవన సామర్థ్యం వంటి నిబంధనల్లో లోపాలున్నా వాటిని సరిదిద్దకుండా మామూళ్లు తీసుకుని వాటిని క్లియర్ చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో తప్పుచేసిన వారిపై వేటుపడాలే గానీ ఏ తప్పు చేయని వారిని ఎందుకు బదిలీ చేశారంటూ ఉపాధ్యాయ సంఘాలు నిలదీస్తున్నాయి.నలిగిపోతున్న విద్యార్థులు .పదో తరగతి ఫలితాల్లో హైదరాబాద్ జిల్లా ప్రతీ ఏడాది అనుకున్న ఫలితాలు రాబట్టడంలో వెనకబడుతూనే ఉంది. క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల కరువుతో కొట్టుమిట్టాడుతుంటే తాజాగా బదిలీల రచ్చతో పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బదిలీ అయిన వాళ్లంతా తమను అన్యాయంగా బదిలీ చేశారంటూ కలెక్టరేట్ చుట్టు తిరుగుతున్నారు. మరోవైపు పాఠశాల పర్యవేక్షణ ఒక ప్రాంతంలో, బదిలీ కారణంగా విధులు మరో ప్రాంతంలో చేయాల్సి వస్తుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పదో తరగతి విద్యార్థులను పట్టించుకునే వారు కరువయ్యారు. వారి పరీక్షల సన్నద్ధతను గాలికొదిలేస్తున్నారు. కలెక్టర్ బదిలీ అంశానికి చెక్ పెట్టకపోతే పదో తరగతి ఫలితాల్లో హైదరాబాద్ నష్టపోయే ప్రమాదం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



మేడ్చల్ మల్కాజ్ గిరి



# ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌కు షైక్ నౌషీన్ ఎంపిక



**నీలగిరి, మార్చి 04 :** నల్లగొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రతిభావంతమైన కబడ్డీ క్రీడాకారిణి షైక్ నౌషీన్ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ -- 2026 మీట్‌కు ఎంపికైంది. ఈ ప్రతిష్టాత్మక పోటీలు జమ్మూ అండ్ కశ్మీర్‌లో ఈ నెల 7 నుండి 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కబడ్డీ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున కెప్టెన్‌గా షైక్ నౌషీన్ బాధ్యత వహించనున్నారు. 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -- 2026 పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా పోటీలలో యాదాద్రి -ఎ జోన్ జట్టు తరపున కబడ్డీలో బంగారు పతకం సాధించగా, 3వ పోలీస్ స్టేట్ మీట్ తరపున రజత పతకం సాధించారు. ఈ రెండు సందర్భాల్లోనూ జట్టుకు కెప్టెన్‌గా షైక్ నౌషీన్ నాయకత్వం వహించి విశిష్ట ప్రతిభ కనబరిచింది. షైక్ నౌషీన్ ఇప్పటివరకు 20 సార్లు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా 3 సార్లు ఇండియన్ క్యాంప్స్‌లో పాల్గొని తన నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకుంది. 2025లో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ నగరంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లో తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును విజయవంతంగా నడిపించింది. ఈ సందర్భంగా షైక్ నౌషీన్ ను అభినందిస్తూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జమ్మూ అండ్ కశ్మీర్‌లో జరుగనున్న ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ తరపున ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ జాగ్రుకత దివాస్--జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు.



**సంగారెడ్డి,మార్చ్ 04,:** సైబర్ నేరాల నుండి విముక్తి కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా సైబర్ జాగ్రుకత దివాస్, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. మార్చి నెల మొదటి బుధ వారాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు తేది: 04.03.2026 నాడు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు ఇంజెనీరింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు.

అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చు అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఎపికె ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (ష్టిజూం://షషష.షెఎవతీషెతీఱఎవ.స్త్రశీజ.ఱఅ) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జె.ఎన్.టి.యు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, ఱ4జ సిబ్బంది, కళాశాల యువత తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి** మసీద్ బండ కార్యాలయంలో మియాపూర్, హఫీజ్ పేట్ డివిజన్ల నాయకులు మరియు మసీద్ బండ గ్రామ మహిళలు , జిహెచ్ఎంసి కార్మికులతో హోలీ పండుగ సంబరాలు జరుపుకున్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరమే హోలీ పండుగ అని. చెడుపై గెలిచిన మంచికి సంకేతమని. సమత, మమతలకు చిహ్నంగా, పేదా పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు లేకుండా రంగుల్లో అంతా కలిసి పోయి ఆనందాలను పంచుకునే పండుగే హోలీ అని తెలుపుతూ, ఈ హోలీ తెలంగాణ రాష్ట్ర మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం మరియు సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణయ్య, సత్య నారాయణ రాజు, గణేష్, విష్ణు దత్, రాజు ముదిరాజ్, దేవేందర్ రావు, శ్రీను, శ్రీనివాస్ యాదవ్, రాము,అమర్నాథ్ రెడ్డి, కమలేష్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# సమస్యల వలయంలో కేడీసీ.. పాఠాలు చెప్పకుండా ప్రొఫెసర్ల కాలయాపన








**హనుమకొండ చౌరస్తా, మార్చి 4:** హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. సుదూర ప్రాంతాల నుంచి చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలలేమితో కనీసం తాగడానికి తాగునీరు లేక, బాత్‌రూంల్లో చుక్క నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. క్లాసులు చెప్పకుండా ప్రొఫెసర్లు కాలయాపన చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. 1972లో ఆర్ట్స్ అండ్ కామర్స్?లో యూజీ ప్రోగ్రామ్‌లను డిగ్రీ కోర్సులుగా ప్రారంభించి, తర్వాత సంవత్సరాల్లో పీజీ కాలేజీగా ఎదిగింది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీ, తెలంగాణ రాష్ట్రంలోని 133 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 3,800 మంది విద్యార్థులతో అత్యంత డిమాండ్ ఉన్న కాలేజీ.మందుబాబులకు అడ్డాగా కాలేజీ..సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఉదయం సైన్స్??విద్యార్థులకు, మధ్యాహ్నం ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులకు సెషన్ల వారీగా విద్యనందిస్తున్నారు. ఈ కాలేజీలో 39 యూజీ కోర్సులో, 6 పీజీ కోర్సులను అందిస్తుండగా అధ్యాపకులు మాత్రం పాఠాలు చెప్పకుండా టైంపాస్ చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని వాతావరణంలో విద్యనభ్యసించాల్సిన విద్యార్థులు చెత్తాచెదారం, అధ్వానంగా తయారైన కాలేజీలో చదువుకుంటున్నారు.పైన రేకుల షెడ్డు కింద రెండు తరగతులు ఉన్నాయని, ఎండాకాలం వస్తే తీవ్రమైన ఎండవేడిమి కూర్చోలేకపోతున్నామని, సమస్యలపై పలుమార్లు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోవడంలేదని విద్యార్థులు వాపోతున్నారు. ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు మారుతున్నా మా సమస్యలు పరిష్కారం కావడం లేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క వాచ్‌మెన్ లేరు, కాలేజీ మందుబాబులకు అడ్డాగా మారిందన్నారు. సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు ఇటీవల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో ఆందోళనకు దిగారు.చాక్‌పీస్ పట్టుకోని ప్రొఫెసర్లు..!కేడీసీలో అధ్యాపకులు పాఠాలు చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని విద్యార్థులు మండిపడుతున్నారు. కనీసం ఒక్కనాడు చాక్‌పీస్ పట్టుకుని క్లాసులు చెప్పని ప్రొఫెసర్లు కూడా ఈ కాలేజీలో ఉన్నారని, లక్షలు లక్షలు జీతాలు తీసుకుంటూ క్లాసులు చెప్పడంలేదని విద్యార్థులు ఇటీవల ఆందోళనకు దిగారు. అధ్యాపకులు ఏసీ గదుల్లో కూర్చుని లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారని మండిపడుతున్నారు. ప్రిన్సిపాల్ సైతం అధ్యాపకులతో కుమ్మక్కై పట్టించుకోవడంలేదని, అధ్యాపకులు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు పోతున్నారో తెలియదని పేరుకే ఫేస్ రిగ్నైజేషన్ ఉన్నప్పటికీ అలా వచ్చి వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్నారు. 3 గంటల తర్వాత ఫోన్లు పట్టుకునే ఉంటున్నారని వాపోతున్నారు.రెండు క్లాసులను కలిసి ఒకటి సెమినార్ హాల్ చేశారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధ్వానంగా బాత్‌రూంలు..అమ్మాయిలకు, అబ్బాయిలు వాష్‌రూంలు లేవని ఉన్నా వాటికి సరిపడా సదుపాయాలు లేవని, పాములు, తేళ్లు వస్తున్నాయని, బాత్‌రూంల్లో నీళ్లు లేవని పోవడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. బాత్‌రూంల్లో ఉన్న ట్యాప్స్??ఎత్తుకుపోవడంతో ట్యాంకుల్లో ఉన్న నీళ్లు వృథాగా పోయి బాత్‌రూంల్లో నీళ్లు ఉండటంలేదని విద్యార్థులు ఆరోపించారు. వేల మంది విద్యార్థులు ఉన్న ఈ కాలేజీలో కేవలం మూడు బాత్‌రూంలు ఉండటం, అవి కూడా అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాత్‌రూంలు లేని కాలేజీల్లో మహిళలు చదువుకుంటారని, ప్రిన్సిపాల్‌కి చెబితే పట్టించుకోవడంలేదని, చేస్తా, చూస్తానంటూ దాట వేస్తున్నారని మండిపడుతున్నారు.కలెక్టర్ కాలేజీని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.పాఠాలు చెప్పనివారిపై చర్యలు : ఎన్.శ్రీనివాస్, కేడీసీ ప్రిన్సిపాల్

కాకతీయ డిగ్రీ కాలేజీలో 125 మంది రెగ్యులర్, కాంట్రాక్టు, పార్ట్?టైం అధ్యాపకులు ఉన్నారు. కాలేజీకి వచ్చి పాఠాలు చెప్పని అధ్యాపకులపై చర్యలు తీసుకుంటా. విద్యార్థులకు ముఖ్యంగా వాటర్ ప్రాబ్లమ్ ఉంది. ట్యాప్స్?? ఎత్తుకెళ్తున్నారు. బాత్‌రూంల్లో ఉన్న ట్యాప్స్?? ఎత్తుకుపోవడంతో ట్యాంకుల్లో ఉన్న నీళ్లు వృథాగా పోయి బాత్‌రూంల్లో నీళ్లు ఉండ. కొత్తవి పెట్టినప్పటికీ మళ్లీ అదే సమస్య త్పన్నమవుతున్నది. వీటిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.


# ఈస్ట్ కోస్ట్ రైల్లో మహిళా ప్రయాణికురాలికి తీవ్ర అస్వస్థత

**కాజీపేట, మార్చి 4 :** చర్లపల్లి నుంచి హౌరాకు వెళ్తున్న ఈస్ట్ కోస్ట్ రైల్లో ఓ మహిళా ప్రయాణికురాలు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో వైద్యులు ప్రథమ చికిత్స చేసి 108 వాహనంలో ఎంజీఎం దావఖానకు తరలించిన సంఘటన బుధవారం జరిగింది. రైల్వే అధికారులు, 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం..కోల్‌కతాకు చెందిన పింకీ సాహా (31) వివాహిత కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు చికిత్స నిమిత్తం వచ్చారు. కోల్‌కతాకు తిరుగు ప్రయాణంలో ఈస్ట్ కోస్ట్ రైలు బయలుదేరిన అరగంట తర్వాత పింకీకి విపరీత మైన కడుపునొప్పి, ఆయాసంతో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది.కుటుంబ సభ్యులు రైలు టీటీకి సమాచారం తెలపడంతో ఆయన రైల్వే ఉన్నతాధికారులకు విషయాన్ని చేరవేశారు. రైల్వే అధికారుల ఆదేశాలతో స్థానిక రైల్వే అధికారులు కాజీపేటకు రైలు వచ్చే సమయంలోనే 108 వాహనానికి సమాచారం అందించి రప్పించారు. కాజీపేటకు రైలు చేరుకోగానే 108 సిబ్బంది ఈఎన్‌టీ చైతన్య, ెఅస్వస్థతకు గురైన పింకీకి ప్రాథమిక వైద్యం అందించారు. పరిస్థితి అదుపులోకి రాక పోవడంతో బాధితు రాలని వరంగల్ ఏంజీఎం దావఖానకు తరలించారు.

## జనగాం




# ఆ 40 కులాలను ఓబీసీల్లో చేర్చండి.. జనగణన లోపే, కేంద్రానికి తెలంగాణ బీసీ కమిషన్ విజ్ఞప్తి




తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన బీసీ కులాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఓబీసీ జాబితాలో చేర్చాలని.. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ విజ్ఞప్తి చేస్తోంది. తెలంగాణలో మొత్తం 130 కులాలను రాష్ట్ర ప్రభుత్వం బీసీలుగా గుర్తించింది. అయితే అందులో 90 కులాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఓబీసీ కేటగిరీలో ఉన్నాయి. మిగిలిన 40 కులాలు మాత్రం ఓబీసీ కేటగిరీలో లేకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. త్వరలోనే దేశంలో జనగణన ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే రాష్ట్రాలకు కేంద్ర మొదలుపెట్టేందుకు రాష్ట్రాలు కూడా జిల్లా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జనగణన ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే ఆ 40 కులాలను కూడా ఓబీసీల్లో విలీనం చేయాలని తెలంగాణ కోరుతోంది.రాష్ట్రంలో ఉన్న మరో 40 బీసీ కులాలను తక్షణమే కేంద్ర ఓబీసీ (హదీజ) జాబితాలో చేర్చాలని రాష్ట్ర బీసీ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. త్వరలో జరగబోయే జనాభా గణన కంటే ముందే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసింది. వచ్చే జనాభా గణనలో భాగంగా తెలంగాణలో ఇళ్ల జాబితా సేకరణ పనులు 2026 మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతాయి. ఆ తర్వాత అసలైన జనాభా లెక్కింపు 2027 ఫిబ్రవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది. ఈ లోపే కులాల మార్పులు జరగాలని కమిషన్ కోరుతోంది.ప్రస్తుతం 130 కులాలను తెలంగాణ ప్రభుత్వం లం బీసీలకు అందించే అన్ని పథకాలు అమలు అవుతున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వ ఓబీసీ జాబితాలో మాత్రం తెలంగాణ నుంచి కేవలం 90 కులాలు మాత్రమే ఉండటం గమనార్హం. మిగిలిన 40 కులాల పేర్లు కేంద్ర ఓబీసీ జాబితాలో లేకపోవడంతో.. ఆ కులాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బీసీ కమిషన్ తాజాగా సిఫారసులు చేసింది. జనగణనలో ఈ 40 కులాల వారు ఓబీసీలుగా నమోదు చేయకపోతే.. తెలంగాణలో బీసీల సంఖ్య వాస్తవంగా ఉన్న దాని కంటే తక్కువగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి బీసీలకు అందాల్సిన నిధులు, ప్రయోజనాలు, పథకాలు అందకుండా పోయే అవకాశాలు ఉన్నాయనే ఆవేదన వ్యక్తం అవుతోంది.అయితే దీనిపై ఇప్పటికే విజ్ఞప్తి చేసినా.. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర కమిషన్ సిఫార్సు ఉండాలి. ఆ సిఫార్సులకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సీబీసీ) ఆమోదం కల్పించాలి. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి అయిన తర్వాతే ఆ కులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగాల పరంగా రిజర్వేషన్లు లభిస్తాయి. ఈ క్రమంలోనే నేషనల్ బీసీ కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.మరోవైపు.. తెలంగాణలో జనగణన కార్యక్రమానికి సంబంధించి కీలక తేదీలు ఇప్పటికే వెల్లడయ్యాయి. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన కార్యక్రమం ేపట్టనున్నారు. ఆ తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి 9వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు కేంద్రం జనగణన నిర్వహించనుంది.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
నల్గొండ





# ఘనంగా గిరిజనుల సాంప్రదాయ పండుగ హోలీ వేడుకలు



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి మార్చి05**

వద్య తండా గ్రామపంచాయతీ పరిధిలలో జరిగిన గిరిజనుల సాంప్రదాయ పండుగ హోలీ సందర్భంగా వివిధ తండాల ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు హోలీ వేడుకల్లో చిన్న పిల్లలు నుండి పెద్దవాళ్ళ వరకు అందరూ సంతోషంగా జరుపుకునే పండుగ మూడు నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పండగ చూడడం కోసం గ్రామ ప్రజలు ఎక్కడున్నా తమ ఉరికి చేరుకుంటారు 7రోజులు గా కాళ్లకు గజ్జలు తలకు రుమాలు కట్టుకొని చేతులలో గొడుగుతో చేసే నృత్యాలు అందర్నీ ఆకట్టుకుంటాయి రంగుల పండుగ హోలీ మన జీవితాల్లో సంతోషం, స్నేహం, సమానత్వం, ఐక్యతను నింపాలని ఊరు ప్రజలు కోరుకుంటారు. అసూయ, ద్వేషం, బాధలను రంగులతో కలిసి ఈ రోజే కడిగేసి, ప్రేమ, ఆనందం ఆశలతో కొత్తజీవితం ప్రారంభిస్తారు ఈ సంప్రదాయ వేడుకను భవిష్యత్ ప్రజాపాలన యాజమాన్యం కూడా బంజారాలకు ప్రతి రంగు మీ జీవితంలో కొత్త ఉత్సవాన్ని, విజయాన్ని శాంతిని తీసుకు రావాలని, మీ కుటుంబానికి ఆరోగ్యం, సుఖ సంతోషాలు ఎల్లప్పుడూ నిలిచిపోవాలని కోరుకుంటుంది మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు భవిష్యత్ ప్రజాపాలన నల్లగొండ ప్రతినిధి తిరుపతి వద్య తెలియజేశారు



# హోటళ్లు, ఫంక్షన్లకు విక్రయం.. రూ.18.26 లక్షల విలువైన 460 కిలోలు సీజ్



**హైదరాబాద్** బంజారాహిల్స్‌లో కల్తీ నెయ్యి వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. మాసబ్ ట్యాంక్ పోలీసులతో కలిసి గోల్కొండ టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో భారీ కల్తీ నెయ్యి ముఠా ఆటకట్టించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 భోలానగర్‌లో ఫ్రైడ్ డెయిరీ పేరుతో కల్తీ నెయ్యి తయారు చేస్తున్న కేంద్రంపై ఆకస్మిక దాడులు చేశారు. ఇందులో భారీగా కల్తీ నెయ్యి తయారు చేస్తున్నట్లు గుర్తించి.. దాన్ని మొత్తం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ నెయ్యితోపాటు దాన్ని తయారు చేసేందుకు ఉపయోగించే వస్తువులు, ముడి పదార్థాలు కూడా సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కల్తీలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని తీవ్ర హెచ్చరికలు చేశారు.

ఈ క్రమంలోనే ఈ కల్తీ నెయ్యి నిందితుడు మహ్మద్ జునైద్ అని గుర్తించిన పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు.. అతడిని అరెస్ట్ చేశారు. ఆ కల్తీ నెయ్యి తయారు కేంద్రం నుంచి రూ.18.26 లక్షల విలువ గల 460 కిలోల కల్తీ నెయ్యి.. ఇతర సామగ్రిని సీజ్ చేశారు. మహ్మద్ జునైద్ కల్తీ నెయ్యి తయారు చేసి.. దాన్ని హైదరాబాద్ మహా నగరంలోని పలు హోటళ్లు, శుభకార్యాలు, ఫంక్షన్లకు అమ్ముతున్నట్లు అధికారుల దర్యాప్తులో గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మాసబ్ ట్యాంక్ పోలీసులు.. సమగ్ర దర్యాప్తు చేపట్టారు.నిందితుడు మహ్మద్ జునైద్ హుస్సేన్ వయసు 26 ఏళ్లు అని.. అతడి తండ్రి మహ్మద్ మౌజం హుస్సేన్ అని తెలిపారు. భోలా నగర్‌లోనే అతడు నివసిస్తూ.. ఫ్రైడ్ డెయిరీ పేరుతో ఈ కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో 70 కిలోల కల్తీ మిశ్రమ నెయ్యితో పాటు భారీ స్థాయిలో కల్తీకి ఉపయోగించే ముడి పదార్థాలను సీజ్ చేశారు. 2,090 కిలోల ఆవు మీగడ, 1,170 కిలోల గేదె మీగడను అధికారులు పట్టుకున్నారు.నెయ్యిని కల్తీ చేసేందుకు ఉపయోగిస్తున్న 28 డబ్బాల రుచి గోల్డ్ డాల్డా.. ఇతర ఖాళీ డబ్బాలు, వాడేసిన ఆయిల్ ప్యాకెట్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ఉపయోగిస్తున్న 2 బాయిలర్లు, ఒక పుషింగ్ మిషన్, ఒక ప్యాకింగ్ మిషన్, రెండు వెయిట్ మిషన్లు, 4 గ్యాస్ సిలిండర్లు, నెయ్యి నిల్వ ఉంచిన సుమారు 70 రకాల చిన్న, పెద్ద బేసన్లు.. ఖాళీ డ్రమ్ములు, ప్యాకింగ్ కవర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు మహ్మద్ జునైద్ హుస్సేన్ తన ఫ్రైడ్ డెయిరీ యూనిట్‌లో లైసెన్స్ కలిగి ఉన్నప్పటికీ.. అక్రమ సంపాదన కోసం ఇలా కల్తీ నెయ్యి తయారు చేసి.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నాడని పోలీసులు వెల్లడించారు. తక్కువ నాణ్యత కలిగిన పామ్ ఆయిల్, డాల్డా, ఇతర హానికరమైన పదార్థాలను ఆవు, గేదె మీగడలో కలిపి ఈ కల్తీ నెయ్యిని తయారుచని తెలిపారు. ఇలా తయారు చేసిన కల్తీ నెయ్యిని అసలైన నెయ్యి అంటూ.. ప్రజలను నమ్మిస్తూ.. విక్రయిస్తున్నాడని పేర్కొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పరామర్శ

**తుంగతుర్తి, మార్చి 04 :** తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు దుబ్బాక కిశోర్ ప్రమాదవశాత్తు దెబ్బతగిలి కాలికి గాయమైంది. దుబ్బాక కిశోర్ ను బుధవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ జటంగి మల్లయ్య తండ్రి పాపయ్య ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, మట్టిపల్లి శ్రీశైలం, సాయిలు, మలయాల రాములు, శ్రావణ్ పాల్గొన్నారు.



భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి..

## కాంగ్రెస్ భవన్ ఎదుట ఎంఎస్పీ అధికార ప్రతినిధి ధర్నా..!




**హనుమకొండ చౌరస్తా, మార్చి 4 :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానం కేటాయించాలని ఎంఎస్పీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ(మీఋఅఋ ఖబఋఖతీ మీఋఎఅస్త్రఋ) డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున త్వరలో భర్తీ కాబోయే.. రెండు సీట్లలో ఒకటి మాదిగలకు ఇవ్వాలని ఆయన అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసిందని.. తెలంగాణ నుంచి మాదిగలు పార్లమెంట్‌లో అడుగు పెట్టకుండా ఆ పార్టీ కుట్రలు చేస్తోం దని మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ ఈసారి కచ్చితంగా మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూఎంఎస్పీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ కాంగ్రెస్ భవన్ ఎదుట ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగ ాణ నుంచి పార్లమెంట్‌లో ఓసీలకు, బీసీలకు, ఎస్టీలకు.. అలాగే ఎస్సీల లో మాలలకు ప్రాతినిధ్యం ఉందని, ప్రాతినిధ్యం లేని కులం మాదిగ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగిన రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి మరోమారు అవకాశం ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో.. మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను, లోక్‌సభలోను ప్రాతినిధ్యం ఉందని ఆయన తెలిపారు. 'లోక్ సభలో మంద జగన్నాథం, సిరిసిల్ల రాజయ్య, రాజ్యసభలో నంది ఎల్లయ్య మాదిగ సామాజిక వర్గం నుంచి ఎంపీలయ్యారు. అలానే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలంగాణ నుంచి ఇద్దరు మాదిగలు లోక్‌సభలో ఉన్నారు. కానీ.. రేవంత్ రెడ్డి కాలంలో లోక్‌సభలో, రాజ్యసభలోనూ ఒక్క మాదిగ కులస్తులు కూడా లేర'ని మంద కుమార్ మాదిగ దుయ్యబట్టారు.ఉమ్మడి ఏపీ సీఎంలు రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడులతో పోల్చితే తెలంగాణ రెండో ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం.. మాదిగలకు సరైన ప్రాతినిధ్యం, గుర్తింపు ఇవ్వడంలో చాలా వెనుకబడ్డారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, వేల్పుల సూరన్న, పుట్ట రవి మాదిగ, జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, మందరాజు మాదిగ, గంగరపు శ్రీనివాస్ మాదిగ అక్కణకుంట వెంకటస్వామి, రాజరాపు బిక్షపతి మాదిగ, రేణుకుంట్ల మహేష్ మాదిగ, రజనీకార్ మాదిగ, అనిల్ మాదిగ, రాజరాపు కిరణ్ మాదిగ, పాల్గొన్నారు

# వాణి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం

**బచ్చన్నపేట మార్చి 4 :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగా నటించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాధికారిగా ఎండీ సహేరా, ఉప విద్యాశాఖాధికారిగా యం. శ్రీనాథ్, ఎంఈఓగా కక్కర్ల అక్షయ, ప్రిన్సిపాల్‌గా గుంటుపల్లి సాత్విక, కరస్పాండెంట్‌గా యం. సాకేత్ వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదు గా బహుమతులు ప్రదానం చేశారు.ఇందులో హై స్కూల్ స్థాయిలో మొ దటి స్థానం యన్. దీక్షిత, ద్వితీయ స్థానంలో బి. దీప్తి, భాషా విభాగంలో యస్. నాగదుర్గ( ప్రథమ) ఉప్పలోజు వర్షిత (ద్వితీయ) ప్రైమరీ స్థాయిలో పీ. మధుప్రియ( ప్రథమ) వై. భవ్యశ్రీ( ద్వితీయ) స్థానం అలాగే ఆప్షనల్ విభాగంలో సీహెచ్. ఉపేక్ష( ప్రథమ) జి.రితిక (ద్వితీయ) స్థానం అలాగే ప్రీ ప్రైమరీ విభాగం లో (ప్రథమ) కే. అఖిరానందన్ అలాగే ఏ. శ్రీజ( ద్వితీయ) స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమలత



మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం ద్వారా పిల్లలో నాయకత్వ లక్షణాలు పెంపండమే కాకుండా బాధ్యతాయుత పౌరులుగా తయారవుతారని తెలిపారు.ఇందులో న్యాయ నిర్ణేతలుగా బి. పృథ్వీరాజు ఎస్ ఏ ఇంగ్లీష్ జడ్ పి హెచ్ ఎస్ బచ్చన్నపేట, ఎస్ బాబు, సీఎచ్ స్వాతి ఉపాధ్యాయులు వాణి హై స్కూల్ వ్యవహరించారు. అలాగే స్కూల్ ఉపాధ్యాయులు శ్వేత, షారూఖ్, సంధ్య, సరళ, కావ్య, స్వప్న, అనూష, శశికళ, పద్మ, రజిత, రోజా, మౌనిక పాల్గొన్నారు.

## వరంగల్



# పవర్‌ఫ6.441 మెగావాట్లు

**పెరుగుతున్న విద్యుత్ వినియోగం**
**మార్చిలోనే భారీగా డిమాండ్**
**ఎన్పీడీసీఎల్ చరిత్రలో సరికొత్త రికార్డు**
**మరింత పెరిగే అవకాశం**



**హనుమకొండ, మార్చి 4 :** వేసవి ఆరంభంలోనే విద్యుత్‌కు డిమాండ్ పెరిగింది. రాష్ట్రంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోజు రోజుకు కరెంటు వినియోగం భారీగా పెరుగుతున్నది. చలికాలం ముగిసి ఎండలు ఎక్కువవుతుండడంతో ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లు తదితర గృహ వినియోగ పరికరాల వినియోగం అధికం కావడంతో డిమాండ్ సైతం గణనీయంగా పెరిగింది. దీంతో టీజీఎన్పీడీసీఎల్ చరిత్రలో మంగళవారం అత్యధిక స్థాయిలో 6,441 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో మరిన్ని రికార్డులు బ్రేక్ అయ్యే అవకాశం ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ముందుగానే ఎండల తీవ్రత ప్రారంభమవడంతో వినియోగం పెరిగిందని అంచనా వేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఏసీలు, గ్రామాల్లో గృహ, సాగు మోటర్ల వినియోగంతో పాటు పరిశ్రమల కార్యకలాపాలు కూడా డిమాండ్ పెరుగుదలకు కారణమవుతున్నాయి.మరింత పెరిగే అవకాశం.రానున్న రోజుల్లో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకావం ఉంది. అయితే సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్పీడీసీఎల్ అధికారులు చెబుతున్నారు. డిమాండ్‌ను తట్టుకునేందుకు ఇప్పటికే సీఎండీ వరుణ్‌రెడ్డి అధికారులను సన్నద్ధం చేస్తున్నారు. అలాగే ఆయా సర్కిళ్ల ఎస్ఈలు, డీఈలు వేసవి యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసి అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సబ్ స్టేషన్లలో లోడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. అందులో భాగంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయడంతో పాటు సామర్థ్యం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఫీడర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించడమే కాకుండా ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. ఫీడర్లలో ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్లను సైతం వేసినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు హెల్ప్‌లైన్ సేవలను మరింత బలోపేతం చేసినట్లు పేరొన్నారు. సరికొత్త రికార్డు..ఎన్పీడీసీఎల్ చరిత్రలోనే విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డు నమోదైంది. గత ఏడాది మార్చి 11న 5,816 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ ఉండగా, ఈసారి ఫిబ్రవరి 28వ తేదీనే 6,057 మెగావాట్లుగా నమోదైంది. అలాగే గత రెండు మూడు రోజులుగా ఇది మరింత పెరుగుతున్నది. మార్చి 1న 6,267, 2న 6,273, మంగళవారం 6,441మెగావాట్ల విద్యుత్ డిమాండ్ చేరుకుంది.డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్ వినియోగం ఎంత పెరిగినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో ఎన్నడూలేని విధంగా ఎన్పీడీసీఎల్ చరిత్రలోనే ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున సంస్థ, యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైంది.- కర్నాటి వరుణ్‌రెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ

భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## నాగర్‌కర్నూల్



# మానవత్వం మరిచిపోయి బొగ్గుల బట్టిలో 14 ఏళ్లలోపు చిన్నపిల్లలు, వికలాంగులతో వెట్టి చాకిరి చేయిస్తున్న ఎత్తపు లాలు

## జడ్చర్ల ఘటన ప్రభుత్వ బాధ్యతే



**జడ్చర్ల టౌన్, మార్చి 4 :** జడ్చర్ల ప్రభుత్వ దవాఖానలో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఆరోపించారు. జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీలో పోస్టుమార్టం కోసం వ చ్చిన శవాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటన నేపథ్యంలో మంగళవారం పాత ఏ రియా దవాఖాన మార్చురీని లక్ష్మారెడ్డి దవాఖానను, వంద పడకల వైద్యశాల వద్ద మార్చురీ భవనాన్ని పరిశీలించారు. విచారణకు వచ్చిన రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్‌ను ఆయన కలిసి ఘటనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో సరైన వసతులు, పరికరాలు లేకపోవటంతోనే ఈ ఘటన జరిగిందని కమిషనర్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల దవాఖానలో జరిగిన ఘటన చాలా దారుణమన్నారు. ఓ వ్యక్తి చనిపోతే శవాన్ని ప్రభుత్వ మార్చురీలో పెడితే కుక్కలు పీక్కుతిన్న ఘటన చరిత్రలో చూడలేదన్నారు. మార్చురీలో ఫ్రీజర్లు లేవు.. స్ట్రెచర్ మీద శవాన్ని పెట్టలేదు.. నేలపై ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. పేదలపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ సర్కారు హయాంలో ప్రభుత్వ దవాఖానలను పట్టించుకోవటం లేదని ఆరోపించారు.దవాఖానల్లో మందులు సరిగా లేవని, వైద్య పరికరాలు, వసతులు లేవని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ హయాంలో బ్రహ్మాండగా సర్కారు దవాఖానలను అభివృద్ధి చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించామని గుర్తు చేశారు. దీంతో నాడు ప్రసవాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నాయకులు పాతరోజులు తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మళ్లీ పేదలకు వైద్య సేవలు అందకుండా దవాఖానలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. దవాఖానల్లో ప్రభుత్వం సరైన వసతులు కల్పిస్తే వాటిని అధికారులు వాడుకోకపోతే నిర్లక్ష్యమని.. కానీ ఎలాంటి సదుపాయాలు కల్పించకుండానే ఈ ఘటన అధికారుల మీద తోసేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారన్నారు. కొత్త భవనంలోకి మార్చురీని ఎందుకు మార్చలేదు..? పాత మార్చురీలో ఫ్రీజర్, స్ట్రెచర్ ఎక్కడికి పోయాయి? అని నిలదీశారు. దవాఖానలను నిర్లక్ష్యంగా వదిలేయటం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు.దవాఖానల్లో వసతులు కల్పించకుండా కేవలం అధికారులపై చర్యలు తీసుకున్నామని చెప్పడం సరికాదన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. దవాఖానల నిర్వహణపై నిర్లక్ష్యం చేసిన మంత్రులు, నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ వైద్యారోగ్యశాఖ మంత్రితోపాటు ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి ఇక్కడికొచ్చి సర్కారు దవాఖానలో జనరేటర్ లేదన్నాడు.. ఇప్పుడు పాత దవాఖాన మార్చురీలో ఫ్రీజర్లు, స్ట్రెచర్లు ఎక్కడికి పోయాయి? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో అన్నీ మాయమైపోతున్నాయని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి ఇన్‌చార్జిగా ఉన్న జిల్లాలో ఇంతటి దుస్థితి చోటు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వంద రోజులు వంద కుటుంబానికి ఆర్థిక సాయంనాగసాలలోని మృతుడు భీమేశ్ కుటుంబాన్ని మంగళవారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట జెడ్పీ వైస్ మాజీ చైర్మన్ యాదయ్య, బీఆర్‌ఎస్ నాయకులు మురళి, ప్రణీల్‌చందర్, బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఉన్నారు.



**నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి:** భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :మండల సమీపంలో కల్వకుర్తి రహదారిలో ఎత్తపు లాలు బొగ్గుబట్టిలో గత ఐదు సంవత్సరాలు నుండి వెట్టి చాకిరీలో కూలీల ఉన్నట్లు అధికారులు బుధవారం గుర్తించారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వి.వై కాలనీకి చెందిన గిరిజన కూలీలుగా గుర్తించడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఇండియా లేబర్ లైవ్ సంస్థ మరియు కోనేరు స్వచ్ఛంద సంస్థ వారు, గురువారం నాగర్ కర్నూల్ ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా. వెంటనే ఆర్డీవో, సురేష్ తెలకపల్లి తాహసిల్దార్ విజయ్ కుమార్ ని ఆదేశించడంతో వెంటనే తాహసిల్దార్ విజయ్ కుమార్ బృందం మరియు పోలీసు బృందం ఎస్సై నరేష్ , జిల్లా లేబర్ అధికారి రాజకుమార్. జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ డిసిపిఓ శ్రీశైలం. ఆధ్వర్యంలో వెంటనే కూలీలను వెట్టి చేయించుకుంటున్న స్థలం దగ్గరికి చేరుకున్నారు. అధికారులు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ విజయ్ కుమార్ మరియు ఎస్సై నరేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి వెట్టిచాకిరి బొగ్గుబట్టీలలో మగ్గుతూ పనిచేస్తున్న గిరిజన చెంచు కుటుంబాలు గోడు మాతో విలపించారు. మమ్మల్ని ఎలాగైనా రక్షించండి . మమ్మల్ని విముక్తి కల్పించి మ స్వగ్రామానికి తరలించండి అంటూ అధికారుల కాళ్లపై పడి వేడుకుంటున్నారు. అధికారులు మీకు రక్షణగా ఉంటాము మేము మిమ్మల్ని రక్షించి మీ ప్రాంతానికి పంపిస్తామంటూ వారు భరోసా ఇచ్చారు. పనిలో ఉన్నటువంటి ఆరు కుటుంబాలకు 29 మంది 15 మంది పెద్దవాళ్లు మరియు 14 మంది చిన్న పిల్లలకు విముక్తి కల్పించి జిల్లా కార్మిక శాఖ మరియు జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులకు అప్పగించారు. బొగ్గు బట్టీ యజమాని ఎత్తపు లాలుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, తాహసిల్దార్ విజయ్ కుమార్ మరియు ఎస్ఐ నరేష్ తెలిపారు . చిన్న పిల్లలలో వికలాంగులు కూడా ఉన్నట్టు తెలిపారు,

ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రాజకుమార్. డిసిపియు శ్రీశైలం. దళిత బహుజన రిసోర్సెంటర్ అధ్యక్షులు సురేష్ బాబు. విజయ, ఈశ్వర్ ,కోనేరు కోఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియా కోఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామి. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. తదితరులు ఉన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలో తన్నుకున్న విద్యార్థులు.. హోలీ సెలబ్రేషన్స్ తర్వాత ఘర్షణ

తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో ఉన్న వర్సిటీలోని సౌత్ క్యాంపస్ వసతీగృహంలో మంగళరవా అర్ధరాత్రి విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది.హోలీ సంబరాల అనంతరం సీనియర్, జూనియర్ విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ కొట్లాటలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వర్సిటీ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన వారికి చికిత్స అందించారు. వసతీగృహం వద్దకు స్థానిక ఎస్సై ఆంజనేయులు, వార్డెన్ డాక్టర్ యాలాద్రి వారికి చికిత్స అందించారు. వసతీగృహం వద్దకు అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విచారణ అనం




తరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు